WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 11 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 163
పేజీలు: 08 | వెల: రూ.2:00



## దెబ్బకు దెబ్బతీస్తాం

పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం
ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడిచేస్తాం
విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు

బ్రసెల్స్,జూన్10(సాక్ష్యం): ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం

మిగతా 2 లో..



## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి

మిగతా 2 లో..

# హస్తినాలో బిజీబిజీగా..


## మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు



- ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం

మిగతా 2 లో..



## బస్‌పాస్ ధరల పెంపుపై
# నిరసన

బస్‌భవన్ ముట్టడికి కవిత యత్నం
రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
బస్‌భవన్ ఎదుట బీఆర్ఎస్‌వి మెరుపు ధర్నా

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను

మిగతా 2 లో..





## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

ఈ మేరకు డీపీఆర్ సిద్ధంచేయాలి
మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్

మిగతా 2 లో..

## రూ.2,125కోట్ల పెట్టుబడులు

బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం
తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
ప్రైవేటు రంగంలో లక్షకుపైగా ఉద్యోగ అవకాశాలు
ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు

మిగతా 2 లో..

# విచారణపై సమాలోచనలు!!

## మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

- నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్



గజ్వేల్,జూన్10(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా

మిగతా 2 లో..

# ఆషాఢ బోనాలకు 20కోట్లు విడుదల



శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖ

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది

మిగతా 2 లో..

## జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): వచ్చే జులై మొదటివారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్‌ఎల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు

మిగతా 2 లో..

## భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు

చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌లో ప్రవేశం లేదు
చట్టబద్ధ ప్రయాణికులకు స్వాగతం ఉంటుందని వివరణ



న్యూఢిల్లీ,జూన్10(సాక్ష్యం): భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్న వేళ అమెరి కన్ ఎంబసీ దీనిపై వివరణ ఇచ్చు కుంది. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన అతడ్ని సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. తలను నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. ఇదుకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. ఈ ఘటనను భారతీయులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌లోని

మిగతా 3 లో..

# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులుగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

## రూ.2,125కోట్ల పెట్టుబడులు



మొదటిపేజీ తరువాయి..

కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# హస్తినాలో బిజీబిజీగా..

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహ పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశు సంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానాలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## బస్‌పాస్ ధరల పెంపుపై నిరసన

మొదటిపేజీ తరువాయి..

చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్‌ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్‌ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## విచారణపై సమాలోచనలు!!

మొదటిపేజీ తరువాయి..

చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది.



# ఆషాఢ బోనాలకు 20కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేందుకు జీహెచ్‌ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

## దెబ్బకు దెబ్బతీస్తాం

మొదటిపేజీ తరువాయి..

వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు- చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం అని బాలకిష్టారెడ్డి తెలిపారు.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..


కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు

**మొదటిపేజీ తరువాయి..**

యూఎస్ రాయబార కార్యాలయం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుందని పేర్కొంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి తమ దేశంలోకి ప్రవేశించే హక్కు లేదని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. 'మా దేశంలోకి వచ్చే చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యూఎస్ చట్టాలను ఉల్లంఘించడాన్ని మేము సహించము. వారిని మా దేశంలోకి అనుమతించబోము' అని భారత్‌లోని యూఎస్ ఎంబసీ తన టీ–÷–వట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ టీ–÷–వట్ వైరల్ అవుతోంది.కాగా, రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి స్వదేశాలకు పంపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఓ విద్యార్థి న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అక్కడి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నేలపై పడుకోబెట్టి,



చేతులకు బేడీలు వేశారు. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరేకంగా అమెరికాలోకి ప్రవేశించావని చెప్తూ తిరిగి వెనక్కి పంపించారు. ఎయిర్‌పోర్ట్‌లో ఈ వీడియో తీసిన కునాల్ జైన్ అనే ప్రవాస భారతీయుడు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. సదరు విద్యార్థి మాటతీరు చూస్తుంటే హర్యానాకు చెందిన వ్యక్తిగా అనిపించాడని పేర్కొన్నాడు. కలలను సాకారం చేసుకోవడానికి వచ్చానని, ఎవరికీ హాని తలపెట్టేందుకు రాలేదని.. విద్యార్థి బోరున విలపిస్తున్నా పట్టించుకోకుండా నేరస్థుడి పట్ల వ్యవహరించినట్టు– ప్రవర్తించారని చెప్పాడు. ప్రత్యక్ష సాక్షిగా ఈ దారుణంపై స్పందించలేని, నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉడిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశాడు.

# సదరం సర్టిఫికెట్ల జారీ కోసం అంగవైకల్య పరీక్షలు

## మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): రాష్ట్ర వ్యాప్తంగా 38 ఆసుపత్రుల్లో సదరం సర్టిఫికెట్ల జారీ కోసం అంగవైకల్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇందుకోసం ఒక్కో ఆసుపత్రికి రూ.10 లక్షల చొప్పున మొత్తం 3.8 కోట్లను విడుదల చేశామని తెలిపారు. సదరం సర్టిఫికెట్ల జారీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన కారణంగా అర్హులు చాలామంది నష్టపోయారని తెలిపారు. బేగంపేటలోని టూరిజం ఎ÷–లాజాలో సదరం ధ్రువీకరణ పత్రాల కోసం వైకల్య గుర్తింపుపై డాక్టర్లకు మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ సీతక్క గత అనుభవాల దృష్టిలో దివ్యాంగుల్లో వైకల్యాన్ని గుర్తించేందుకు డాక్టర్లకు రాష్ట్ర చరిత్రలో మొదటి సారి వర్క్ షాపును నిర్వహిస్తున్నామని అన్నారు. ఎలాంటి వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉందనే అంశాన్ని డాక్టర్లు పక్కాగా గుర్తించి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ ఇవ్వకపోతే వారికి తీవ్ర అన్యాయం చేసినట్టు– అవుతుందని అన్నారు. ఈ సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. చేయూత పెన్షన్, ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, స్వయం ఉపాధి పథకాలకు సదరం సర్టిఫికెట్ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని వివరించారు. అందుకే డాక్టర్లు మానవతను జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. దివ్యాంగులకు ఆత్మగౌరవం దక్కాలంటే డాక్టర్లు పక్కాగా పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు– ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్, సదరం డైరెక్టర్ సాయి కిషోర్, న్యూ ఢిల్లీ ఎయిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లోని పలు విభాగాధిపతులు, స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

# నరసింహస్వామి సేవలో మంత్రి అడ్లూరి

## స్వామి దయతోనే సేవచేసే భాగ్యం

ధర్మపురి,జూన్10(సాక్ష్యం): మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనకు రెండు కళ్లు అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పారు. శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి సహాయ సహకారాలతోనే తాను ఇంతటి వాడిని అయ్యాను అని తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు వచ్చిందని, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా అన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి దక్కిన విషయం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... 'మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాకు రెండు కళ్లు. వారి ఇద్దరి సహాయ సహకారాలతోనే నేను ఇంతటి వాడిని అయ్యాను. ఒక సామాన్య కార్యకర్తను అయిన నేను ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దయతో, ధర్మపురి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే, విప్, మంత్రిని అయ్యాను. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం వచ్చింది, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా. ఎన్నో కష్టాలను ఓర్చుకొని నాకు వెన్నుదన్నుగా ఉన్న ధర్మపురి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలకు నా ధన్యవాదాలు' అని తెలిపారు.

# విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు– చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## డెట్స్ రికవరీ అప్పీలేట్ ట్రిబ్యునల్

1వ అంతస్తు, టెలిఫోన్ భవన్, ప్లాట్ నం. 19, ఆర్థర్ బందర్ రోడ్, కొలాబా మార్కెట్, కొలాబా, ముంబై-400005.

I.A. No.: 554/2024 (Stay)
in
Misc Appeal No. 138/2024

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** .... అప్పీలెంట్లు
V/s.
**వైద్యనాథ్ సహకారి సఖర్ కార్ఖానా లిమిటెడ్ & ఇతరులు** .... ప్రతివాదులు

ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, ఔరంగాబాద్, OA నం. 197/2021లో జారీ చేసిన 31/10/2023 నాటి ఆర్డర్ నుండి అప్పీల్.

ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, ఔరంగాబాద్, 31/10/2023న OA నం. 197/2021లో జారీ చేసిన ఆర్డర్ నుండి అప్పీల్‌ను అప్పీలెంట్ తరపు న్యాయవాది 08/11/2023న సమర్పించారని మరియు ఈ ట్రిబ్యునల్‌లో ఇతర అప్పీల్ నం. 138/2024గా నమోదు చేయబడ్డారని గమనించండి.

అప్పీల్ కాపీతో నోటీసును అందించడానికి రిజిస్టర్ పోస్ట్ A.D. ద్వారా ప్రయత్నాలు జరిగాయి, కానీ ప్యాకెట్లు "వెళ్ళిపోయారు" అనే రిమార్కుతో తిరిగి ఇవ్వబడ్డాయి. అందువల్ల మీ అవగాహన కోసం పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు.

అప్పీల్ మెమోరాండం కాపీని దయచేసి అడ్వకేట్ వైశాలి ఆర్. భిలారే నుండి 414/A/B, యూసుఫ్ బిల్డింగ్, 4వ అంతస్తు, M.G. రోడ్, హుతత్మా చౌక్, ఫోర్ట్, ముంబై-400001 వద్ద సేకరించవచ్చు.

మీరు **17/07/2025న ఉదయం 11.30 గంటలకు** పిఓఎస్/హాజరు/రిప్లై మరియు ప్రవేశంపై విచారణ కోసం కింద సంతకం చేసిన వారి ముందు హాజరు కావచ్చు.

మీరు లేదా మీ తరపున మీ న్యాయవాది లేదా ఈ విషయంలో మీ తరపున వ్యవహరించడానికి చట్టం ద్వారా అధికారం ఉన్న ఎవరైనా హాజరు కాకపోతే, మీరు లేకున్నా దానిని విచారించి నిర్ణయం తీసుకుంటారు.

**3 జూన్ 2025న** నా ద్వారా మరియు ట్రిబ్యునల్ ముద్రతో ఇవ్వబడింది.

రిజిస్ట్రార్
డిఆర్ఏటి, ముంబై

టు
రెస్పాండెంట్

| | |
|---|---|
| Resp. No. 6 | **దీక్షితులు గుల్లపల్లి ఫణి శ్రీనివాస కృష్ణ,** ప్లాట్ నం. 85, ఫ్లాట్ నం. 103, సైబర్ అవెన్యూ, కళ్యాణ్‌నగర్, వెంచర్-3, మోతినగర్, హైదరాబాద్ |

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ ఆఫీస్: 5-9-100, డోయెన్ ట్రేడ్ హౌజ్, నాంపల్లి, హైదరాబాద్-500 001. టెలి: 040-23231626, 23233385 మొబైల్: 7625079104 E-mail: hyderabad@canfinhomes.com CIN: L85110KA1987PLC008699

### డిమాండ్ నోటీస్

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)**

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ |
|---|---|---|---|---|
| 1. | 1.ముడుంబ వరదరాజ స్వామి s/o లేట్ నర్సింహ చార్యులు, 1-8-117/1/1, తెలంగాణ సహకార బ్యాంక్ సమీపంలో, చిక్కడపల్లి, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, 500020<br>2.గంబిరంపేట్ అనురాధ w/o ముడుంబ వరదరాజ స్వామి, 1-8-117/1/1, తెలంగాణ సహకార బ్యాంక్ సమీపంలో, చిక్కడపల్లి, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, 500020 | రూ. 34,20,000/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై వేలు మాత్రమే) | బాగ్‌లింగంపల్లి (నల్లకుంట), హైదరాబాద్ - 500044, టి.ఎస్. PTIN నం. 1090129302. "సాయి సన్నిధి భవన్" మూడవ అంతస్తులో ఉన్న రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 301, మునిసిపల్ నం. 1-8-747/10 & 11లో, సర్వే నం. 21 (పాత సర్వే నం. 73), మొత్తం 930 చదరపు అడుగుల విస్తీర్ణంతో (ఇందులో సాధారణ ప్రాంతం కూడా కలుపుకొని). ఈ ఫ్లాట్‌కు 630 చదరపు గజాల భూమిలో నుండి 42.00 చదరపు గజాల విభజింపబడని వాటా భూమి సరిహద్దులుగా: ఈ ఫ్లాట్ నం. 301కి ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం. 302 మరియు కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: బాల్కనీ ఓపెన్ టు స్కై, భూమికి సంబంధించిన సరిహద్దులు: ఉత్తరంగా హౌస్ నం. 1-8-747/6, దక్షిణంగా హౌస్ నం. 1-8-747/11/9, తూర్పుగా హౌస్ నం. 1-8-747/10/1 మరియు 1-8-747/10/2, పడమరగా బాగ్‌లింగంపల్లి 30 అడుగుల వెడల్పు రోడ్డు. | 29.05.2025 |
| 2. | 1.గోపాల్ పి S/o పోతుల బ్యాతయ్య 8-2-613/75/5/244, రోడ్ నం. 11, ఉదయ్ నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, 500034<br>2.మహాదేవి పోతుల W/o గోపాల్ పి 8-2-613/75/5/244, రోడ్ నం. 11, ఉదయ్ నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, 500034 | రూ. 32,80,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షలు ఎనభై వేలు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా నర్సింగి గ్రామంలో, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో, గండిపేట్ మండలం, "మార్వా టౌన్‌షిప్-బి", "బాలాజీ రెసిడెన్సీ" కాంప్లెక్స్‌లోని మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం. 36, ప్లింత్ ఏరియా 1085.00 చదరపు అడుగులు (సాధారణ ప్రాంతాలు మరియు సెల్లార్‌లోని కార్ పార్కింగ్ నం. 26తో సహా) దీనితో పాటు 75.00 చదరపు గజాలు లేదా 62.7 చదరపు మీటర్ల విభజింపబడని వాటా, ఇది మొత్తం 1200.00 చదరపు గజాల భూమిలో భాగం. ఈ ఫ్లాట్ హౌస్ నం. 3-7-34/B36, ప్లాట్ నం. 179 & 180 (పాత నం. 629, 630 & 631; సర్వే నం. 300 నుండి 303, 306 నుండి 311 & 313 నుండి 315 లో భాగంగా ఉన్న) స్థలంలో ఉంది. ఫ్లాట్ నం. 36 కు సంబంధించిన సరిహద్దులు మరియు మొత్తం ఆస్తికి సంబంధించిన సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: ప్లాట్ నం. 35 మరియు 30 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు పొరుగువారి ప్లాట్, తూర్పు: ఓపెన్ టు స్కై మరియు పొరుగువారి ప్లాట్, పడమర: కారిడార్ మరియు 60 అడుగుల వెడల్పుగల రోడ్డు. | 29.05.2025 |
| 3. | 1.రుణగ్రహీత - మనోహర్ గుగులోత్ ప్లాట్ నం. 68/1 మరియు 68/2, సర్వే నం. 140/A 166.66 చదరపు గజాల విస్తీర్ణంలో బంజారాహిల్స్, హుస్సైనాబాద్ గ్రామం, భువనగిరి మున్సిపాలిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ (నివాస చిరునామా) బ్లాక్ 41, క్వార్టర్ 3, పోలీస్ లేన్, వ్యాస్ నగర్, మంచిరేవుల, నార్సింగి తెలంగాణ - 500075<br>2.సహ-రుణగ్రహీత - గుగులోత్ శిరీష ప్లాట్ నం. 68/1 మరియు 68/2, సర్వే నం. 140/A 166.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నది, బంజారాహిల్స్, హుస్సైనాబాద్ గ్రామం, భువనగిరి మున్సిపాలిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ | రూ.45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ, భువనగిరి టౌన్ మరియు మండల పరిధిలోని హుస్సైనాబాద్ గ్రామంలో "బంజారాహిల్స్" ప్లాట్ నం. 68/1 మరియు 68/2, సర్వే నం. 140/A లో ఉన్న ఇంటి స్థలం, మొత్తం విస్తీర్ణం 166.6 చదరపు గజాలు లేదా దీని సమానమైన 139.27 చదరపు మీటర్లు. ఈ భూమికి సంబంధించిన సరిహద్దులు ఇలా ఉన్నాయి: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 64, తూర్పు: ప్లాట్ నం. 69 మరియు పడమర: ప్లాట్ నం. 68/3. | 29.05.2025 |
| 4. | 1.రుణగ్రహీత - ఎస్ చంద్ర మోహన్ ఫ్లాట్ నం. 202, రెండో అంతస్తు, హౌస్ నం. 4-7/38/202 ఫార్చ్యూన్ ఆర్కేడ్, ప్లాట్ నం. 38 మరియు 39, సర్వే నం. 577, 584 మరియు 585 నాగారం గ్రామం మరియు మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా - 501301<br>2.సహ-రుణగ్రహీత - ఎస్ సరీతా ఫ్లాట్ నం. 202, రెండో అంతస్తు, హౌస్ నం. 4-7/38/202 ఫార్చ్యూన్ ఆర్కేడ్, ప్లాట్ నం. 38 మరియు 39, సర్వే నం. 577, 584 మరియు 585 నాగారం గ్రామం మరియు మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా - 501301 | రూ.32,00,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షలు మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కీసర మండలం, నాగారం గ్రామం మరియు గ్రామపంచాయతీలో, సర్వే నంబర్లు 577, 584 మరియు 585లో, ప్లాట్ నం. 38 మరియు 39 "ఫార్చ్యూన్ ఆర్కేడ్" రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 202, రెండవ అంతస్తులో మొత్తం 600 చదరపు గజాల భూమిలో, 25 చదరపు గజాల విభజింపబడని భూమి, నిర్మిత విస్తీర్ణం 850 చదరపు అడుగులు, ఇందులో (కామన్ ఏరియా, స్టైయిర్‌కేస్, కార్ పార్కింగ్ ) సరిహద్దులు ఇలా ఉన్నాయి: ఉత్తరం: ప్లాట్ నం. 40, దక్షిణం: ప్లాట్ నం. 37, తూర్పు: ప్లాట్ నం. 35 మరియు 36, పడమర: రోడ్. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం. 203, దక్షిణం: ఫ్లాట్ నం. 201, తూర్పు: కారిడార్, రోడ్, పడమర: ఓపెన్ టు స్కై | 29.05.2025 |
| 5. | 1.రుణగ్రహీత - సల్మా మొహమ్మద్ బయజీద్ ప్లాట్ నం. 489/1 లో పశ్చిమ భాగం, సర్వే నం. 134/20 బ్లాక్-A, శాస్త్రిపురం కాలనీ, మీర్ సాగర్, మైలార్ దేవ్‌పల్లి గ్రామం, GHMC రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి<br>2.సహ-రుణగ్రహీత - ఒమర్ ఫైసల్ బయజీద్ ప్లాట్ నం. 489/1 లో పశ్చిమ భాగం, సర్వే నం. 134/20 బ్లాక్-A, శాస్త్రిపురం కాలనీ, మీర్ సాగర్, మైలార్ దేవ్‌పల్లి గ్రామం, GHMC రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి | రూ.13,50,000/- (రూపాయలు పదమూడు లక్షల యాభై వేలు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, GHMC రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో, మైలార్‌దేవ్‌పల్లి గ్రామం, శాస్త్రిపురం కాలనీ, మీర్ సాగర్ హామెట్, బ్లాక్-ఎ లోని ప్లాట్ నం. 489/1 (పడమర భాగం), సర్వే నం. 134/20లో 100.00 చదరపు గజాలు లేదా 83.6 చదరపు మీటర్ల విస్తీర్ణం. సరిహద్దులుగా: ఉత్తరం: ప్లాట్ నం. 488/1, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రహదారి, తూర్పు: ప్లాట్ నం. 489/1 (తూర్పు భాగం), పడమర: 25 అడుగుల వెడల్పు రహదారి. | 29.05.2025 |

* **పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**

ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

**తేది: 10-06-2025, ప్రదేశం: ఎల్‌బి నగర్, హైదరాబాద్** — **సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.**

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ ఆఫీస్: 5-9-100, డోయెన్ ట్రేడ్ హౌజ్, నాంపల్లి, హైదరాబాద్-500 001. టెలి: 040-23231626, 23233385 మొబైల్: 7625079104 E-mail: hyderabad@canfinhomes.com CIN: L85110KA1987PLC008699

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

**అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, నాంపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **17-07-2025న** ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు **ఆవునూరి వెంకటేశ్వర్ రావు & ఆవునూరి దివ్య (రుణగ్రహీతలు)** (రుణగ్రహీతలు) చెల్లించాల్సిన **రూ.32,23,559/- (రూపాయలు ముప్పై రెండు వేల ఇరవై మూడు వేల ఐదు వందల యాభై తొమ్మిది) 01-06-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

రిజర్వ్ ధర **రూ.39,30,000/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ముప్పై వేలుమాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.3,93,000/- (రూపాయలు మూడు లక్షల తొంభై మూడు వేలు మాత్రమే)**

**( స్థిరాస్తి సంక్షిప్త వివరణ తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఏదైనా)**

పి&టి కాలనీ, గడ్డిఅన్నారం గ్రామం సరూర్‌నగర్ సర్కిల్ - 5, జిహెచ్ఎంసి, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సరూర్‌నగర్ ఫ్లాట్ నంబర్ 411, ఇంటి నంబర్. 13-9-109/411 (PTIN - 1031300224) రఘునాథ ఎస్టేట్స్‌లోని నాల్గవ అంతస్తులో 900 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం, ఇందులో 13% సాధారణ ప్రాంతంతో పాటు 1350 చదరపు గజాలలో 10 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో పాటు నంబర్లు (పాత 9-109/A, 9-109/B & 9-109/2, పార్ట్, కొత్త నం. 13-9-109/A, 13-109/B & 13-9-109/2 పార్ట్, Sy నెం. 243 పార్ట్‌లో మరియు **సరిహద్దులు:** భూమికి సరిహద్దులు, ఉత్తరం - పొరుగువారి భూమి, దక్షిణం - 30 అడుగుల రోడ్డు, తూర్పు - 40 అడుగుల రోడ్డు, పశ్చిమం - యజమానుల భూమి. 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 411 సరిహద్దులు, ఉత్తరం - ఆకాశానికి తెరిచి ఉంది, దక్షిణం - కారిడార్ & ఫ్లాట్ నెం. 412, తూర్పు - ఓపెన్ టు స్కై, పశ్చిమం - ఓపెన్ టు స్కై, ఫ్లాట్ నెం. 410 & ఆకాశానికి తెరిచి ఉంది.

ఎన్‌కంబ్రెన్స్ ఏదైనా : నిల్

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx**లో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేది: 10-06-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ ఆఫీస్: 5-9-100, డోయెన్ ట్రేడ్ హౌజ్, నాంపల్లి, హైదరాబాద్-500 001. టెలి: 040-23231626, 23233385 మొబైల్: 7625079104 E-mail: hyderabad@canfinhomes.com CIN:L8511OKA1987LC008699

### స్వాధీనతా ప్రకటన

**(రూల్ 8(1)) (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా **రుణగ్రహీతలు శ్రీ రాంచందర్ బెస్త & శ్రీమతి వి పుష్పలత** నోటీసులో పేర్కొన్న **రూ. 17,38,678/- (రూపాయలు పదిహేడు లక్షల ముప్పై ఎనిమిది లక్షల ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)** మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **02.05.2023 తేదీన** డిమాండ్ నోటీసును జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **6 జూన్ 2025 తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 17,38,678/- (రూపాయలు పదిహేడు లక్షల ముప్పై ఎనిమిది లక్షల ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**

రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం & జిపి, ప్లాట్ నం.20 & 31 సర్వే నం. 152 లో "R.N టవర్స్" లోని సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. G-2, గ్రౌండ్ ఫ్లోర్ లో, 1070 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, గోడ మందం & కార్ పార్కింగ్ తో కలిపి 600 చదరపు గజాల విస్తీర్ణంలోని Uds 34.32 చదరపు గజాలు, 28.69 చదరపు మీటర్లు సమానం, 501.6 చదరపు మీటర్లకు సమానం. మరియు సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 21 & 30, దక్షిణం: ప్లాట్ నం. 18 19 3 33, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పశ్చిమం: 25' వెడల్పు రోడ్డు. భూమి మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఫ్లాట్ నెం. G-1, రోడ్డు, పశ్చిమం : కారిడార్.

తేది: 11-06-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## INDIAN OVERSEAS BANK

A Govt. of India Undertaking

**జూబ్లీహిల్స్ బ్రాంచ్ [1570]**
రోడ్ నం.1, ప్లాట్ నం. 1355-ఏ, జూబ్లిహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034
టెలిఫోన్ నంబర్లు:040- 2342 1525/2342 1526
Email: 1570retailmart@iob.in | Website: www.iob.in

టు
Date: 29/05/2025

| క్ర.సం. | రుణగ్రహీత |
|---|---|
| 1 | **1 శ్రీ పానుగంటి ప్రవీణ్ బాబు S/o P నారాయణరావు** (రుణగ్రహీత & తనఖాదారు)<br>**కమ్యూనికేషన్ చిరునామా:** H.No. 2-40, రాజేశ్వరి నిలయం, గుట్టల బేగంపేట్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ- 500 081.<br>**శాశ్వత చిరునామా:** H.No. 7-92, ఈమని, ఈమని మండల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 308. |

సర్/మేడమ్,
NPA అకౌంట్ నం. : 157003517000334
ఖాతా పేరు : శ్రీ పానుగంటి ప్రవీణ్ బాబు

**ముందస్తు- వేలం అమ్మకపు నోటీసు- సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కింద జారీ చేయబడింది.**

1. ఇది SARFAESI చట్టం 2002లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యలను సూచిస్తుంది.
2. దిగువ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం గురించి మీకు జారీ చేయబడిన **14/02/2025** నాటి స్వాధీన నోటీసును మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దానిక్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌గా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకోవడంలో సెక్యూర్డ్ ఆస్తులను గ్రహించడం కోసం అధీకృత అధికారి క్రింద పేర్కొన్న విధంగా వార్తాపత్రికలలో పేర్కొన్న స్వాధీన నోటీసును ప్రచురించడాన్ని దయచేసి చూడండి.

| వార్తాపత్రిక | ప్రచురణ తేదీ |
|---|---|
| ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ | 20/02/2025 |
| మన తెలంగాణ | 20/02/2025 |

3. పైన పేర్కొన్న రుణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు **09/1012024న** డిమాండ్ జారీ చేసిన తర్వాత మరియు **14/0212025న** స్వాధీన నోటీసు జారీ చేసిన తర్వాత పూర్తిగా బకాయిలు చెల్లించడంలో విఫలమయ్యారు.
4. అందువల్ల దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలు 8 & 9తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏదో అలాగే" షరతుపై విక్రయించాలని ప్రతిపాదించబడింది.
5. **28/05/2025** నాటికి రుణ ఖాతాలో ఉన్న బకాయిలు **రూ. 30,88,471.03** మరియు పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే ఖర్చులు / ఛార్జీలతో పాటు కాంట్రాక్టు రేట్లు మరియు మిగిలిన వాటి ప్రకారం మరింత వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.
6. సర్ఫేసి చట్టం కింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) కింద, **28/05/2025** నాటికి బ్యాంకు బకాయిలు **రూ. 30,88,471.03** చెల్లించడానికి మేము ఇందుమూలంగా మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీ మరియు ఖర్చులతో సహా. షెడ్యూల్ చేయబడిన ఆస్తులను తిరిగి పొందడానికి మీకు అందుబాటులో ఉన్న సమయం గురించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8)పై దృష్టి సారించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాము.
7. పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలు చెల్లించడం ద్వారా మీరు ఆస్తులను తిరిగి పొందడంలో విఫలమైతే, సర్ఫేసి చట్టంలోని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని తగిన నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి పొందడానికి దానిని అమ్మకానికి ఉంచుతారు.

**ఆస్తి షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, GHMC కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా, **వార్డ్ నంబర్ 1, బ్లాక్ నంబర్ 2,** యెల్లారెడ్డిగూడలో **సర్వే నంబర్ 59/A** లో **"ఐరావతం అపార్ట్‌మెంట్"** యొక్క నాల్గవ అంతస్తులోని రెసిడెన్షియల్ **ఫ్లాట్ బేరింగ్ నం. D03** యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా ఈక్విటబుల్ తనఖా తర్వాత రిజిస్టర్డ్ మెమోరాండం ప్రకారం **1010 చదరపు అడుగుల** విస్తీర్ణం, **41.50 చదరపు గజాలు లేదా 34.60 చదరపు మీటర్ల** విస్తీర్ణంలో ఉన్న భూమిలో విభజించబడని వాటాతో కలిపి, మొత్తం **550.00 చదరపు గజాలు లేదా 459.80 చదరపు మీటర్ల** విస్తీర్ణం. ఈ క్రింది సరిహద్దులలో ఉంది: ఉత్తరం: పొరుగువారి ప్లాట్, దక్షిణం: సర్వే నంబర్ 59/A లోని భూమిలో కొంత భాగం, తూర్పు: పొరుగువారి ప్లాట్, పశ్చిమం: 40'00" వెడల్పు గల రోడ్డు **ఫ్లాట్ నం. D03** - సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: సాధారణ మెట్లు తూర్పు: ఓపెన్ టు స్కై పశ్చిమం: సాధారణ మార్గం/కారిడార్

ఆస్తి శ్రీ పానుగంటి ప్రవీణ్ బాబు S/oపి నారాయణ రావు పేరు మీద ఉంది.

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

# సజావుగా మొహర్రం ఊరేగింపు

## మొహర్రం ఏర్పాట్లపై సమీక్షలో మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్10(సాక్ష్యం): జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు– చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు– చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు– చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు– చేయాలని అధికారులను సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు– చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జిహెచ్.ఎంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు– చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు– చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీకా–ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు– చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటు–లో ఉంచాలని అన్నారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్ ఎంఎల్ఏలు మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, ఎంఎల్‌సీలు మిర్జా రియాజ్ ఉల్ హసన్, అమీర్ అలీ ఖాన్, బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ– ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి, మైనారిటీ– సంక్షేమ శాఖ కార్యదర్శి, వక్ఫ్ బోర్డు సిఈఓ తదితరులు పాల్గొన్నారు.

## డెట్స్ రికవరీ అప్పీలేట్ ట్రిబ్యునల్

1వ అంతస్తు, టెలిఫోన్ భవన్, ప్లాట్ నం. 19, ఆర్థర్ బందర్ రోడ్, కొలాబా మార్కెట్, కొలాబా, ముంబై-400005.

I.A. No.: 555/2024 (Stay)
in
Misc Appeal No. 139/2024

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** .... అప్పీలెంట్లు
V/s.
**వైద్యనాథ్ సహకారి సఖర్ కార్ఖానా లిమిటెడ్ & ఇతరులు** .... ప్రతివాదులు

ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, ఔరంగాబాద్, OA నం. 197/2021లో జారీ చేసిన 13/10/2023 నాటి ఆర్డర్ నుండి అప్పీల్.

ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, ఔరంగాబాద్, 13/10/2023న OA నం. 197/2021లో జారీ చేసిన ఆర్డర్ నుండి అప్పీల్‌ను అప్పీలెంట్ తరపు న్యాయవాది 08/11/2023న సమర్పించారని మరియు ఈ ట్రిబ్యునల్‌లో Misc అప్పీల్ నం. 139/2024గా నమోదు చేయబడ్డారని గమనించండి.

అప్పీల్ కాపీతో నోటీసును అందించడానికి రిజిస్టర్ పోస్ట్ A.D. ద్వారా ప్రయత్నాలు జరిగాయి, కానీ ప్యాకెట్లు "వెళ్ళిపోయారు" అనే రిమార్కుతో తిరిగి ఇవ్వబడ్డాయి. అందువల్ల మీ అవగాహన కోసం పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు.

అప్పీల్ మెమోరాండం కాపీని దయచేసి అడ్వకేట్ వైశాలి ఆర్. భిలారే నుండి 414/A/B, యూసుఫ్ బిల్డింగ్, 4వ అంతస్తు, M.G. రోడ్, హుతత్మా చౌక్, ఫోర్ట్, ముంబై-400001 వద్ద సేకరించవచ్చు.

మీరు **17/07/2025న ఉదయం 11.30 గంటలకు** పిఓఎస్/హాజరు/రిప్లై మరియు ప్రవేశంపై విచారణ కోసం కింద సంతకం చేసిన వారి ముందు హాజరు కావచ్చు.

మీరు లేదా మీ తరపున మీ న్యాయవాది లేదా ఈ విషయంలో మీ తరపున వ్యవహరించడానికి చట్టం ద్వారా అధికారం ఉన్న ఎవరైనా హాజరు కాకపోతే, మీరు లేకున్నా దానిని విచారించి నిర్ణయం తీసుకుంటారు.

**3 జూన్ 2025న** నా ద్వారా మరియు ట్రిబ్యునల్ ముద్రతో ఇవ్వబడింది.

రిజిస్ట్రార్
డిఆర్ఏటి, ముంబై

టు
రెస్పాండెంట్

| | |
|---|---|
| Resp. No. 6 | **దీక్షితులు గుల్లపల్లి ఫణి శ్రీనివాస కృష్ణ,** ప్లాట్ నం. 85, ఫ్లాట్ నం. 103, సైబర్ అవెన్యూ, కళ్యాణ్‌నగర్, వెంచర్-3, మోతినగర్, హైదరాబాద్ |

## కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak

**రిజిష్టర్డ్ ఆఫీస్:** 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400051
**బ్రాంచ్ ఆఫీస్:** నం. 22, ఐఎన్‌జి హౌజ్, ఎం జి రోడ్, బెంగళూరు-560001

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 (1)తో పాటు చదవబడింది. కింద సంతకం చేసిన వ్యక్తి కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (%ఖవీదీమ%) యొక్క అధీకృత అధికారి. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో పాటు చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు, వారికి జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు)లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని ఈ క్రింది రుణగ్రహీత(లు) ("చెప్పబడిన రుణగ్రహీతలు")ని కోరారు, అవి క్రింద ఇవ్వబడ్డాయి. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు, క్రింద సూచించబడిన మొత్తాలను, పైన పేర్కొన్న డిమాండ్ నోటీసు(ల)లో వివరించిన విధంగా, దిగువ పేర్కొన్న తేదీ(ల) నుండి చెల్లింపు మరియు/లేదా రియలైజర్ తేదీ వరకు, రుణ ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన మొత్తాన్ని, రుణగ్రహీత(లు) అమలు చేసిన ఇతర పత్రాలు/రచనలతో సహా చెల్లించవలసి ఉంటుంది, క్రింద సూచించబడిన తేదీ(ల) నుండి 60 రోజులలోపు KMBLకి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, కింది ఆస్తులను వరుసగా పేర్కొన్న రుణగ్రహీత(లు) KMBLకి తనఖా పెట్టారు.

| రుణగ్రహీత(లు)/గ్యారంటర్(ల) పేరు | డిమాండ్ నోటీసు & ఎన్‌పిఏ తేదీ మరియు అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|
| **లోన్ అకౌంట్ నం. HF39345285 & 6048158031 (CRN 658972325 & 660255377)**<br>**1. శ్రీ కాంతరాజపుర శివప్ప నందు,** నం. 228/ 3, సుభాష్‌నగర్, పైప్ లైన్ రోడ్ IDA దగ్గర జీడిమెట్ల, తెలంగాణ, హైదరాబాద్ - 500055 ఇంకా : **శ్రీ కాంతరాజపుర శివప్ప నందు** నెం 002, ట్రినిటీ గోల్ఫ్ లింక్స్ అపార్ట్‌మెంట్, సూర్యనారాయణ స్వామి దగ్గర ఆలయం, డొమ్లూర్ లేఅవుట్, బెంగళూరు - 560071 **...(రుణగ్రహీత)**<br>2. **M/s K S N** ఎంటర్‌ప్రైజెస్ Rept By its Prop: **శ్రీ కాంతరాజపుర శివప్ప నందు** నెం 002, ట్రినిటీ గోల్ఫ్ లింక్స్ అపార్ట్‌మెంట్, సూర్యనారాయణ స్వామి దగ్గర ఆలయం, డొమ్లూర్ లేఅవుట్, బెంగళూరు - 560071 **... (రుణగ్రహీత)**<br>**3.శ్రీమతి దేవకి నందు శివప్ప** నెం 103, ఆదర్శ విస్టా, బసవ నగర్ మెయిన్ రోడ్, షెల్ పెట్రోల్ బంక్ దగ్గర, విభూతిపుర, బెంగళూరు - 560037 ...(సహ రుణగ్రహీత) | డిమాండ్ నోటీసు తేదీ : 04.06.2025 NPA తేదీ : 01.05.2025 రూ. 1,05,81,661.01/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల ఎనభై ఒక వేల ఆరు వందల అరవై ఒకటి మరియు ఒక పైసా మాత్రమే) 03.06.2025 | **కింది ఆస్తులపై తనఖా:** విభూతిపుర గ్రామంలో, కె ఆర్ పురం హొబ్లి, బెంగళూరు, బెంగళూరు, "ఆదర్శ విస్టా" అని పిలువబడే లేఅవుట్‌లోని ఖతా నంబర్ 17, 27, 28, Sy.నం. 160/1 (పాత ఖాతా నంబర్ 258/1A, 259/1 మరియు 258/1) మరియు ఖాతా నంబర్ 16, 22, 23, 24, 25, 26, 29 మరియు 30, Sy. నం. 160/2, నివాస ప్లాట్ నంబర్ 103 కలిగిన ఇంటి ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్, తూర్పు: 83.3 అడుగులు, పడమర: 80 అడుగులు, ఉత్తరం: 86.10 అడుగులు మరియు దక్షిణం: 63.9 అడుగులు, పూర్తిగా 6066 చదరపు అడుగులు మరియు సరిహద్దుగా ఈ క్రింది విధంగా ఉంది: తూర్పు: ఆదర్శ విస్టా యొక్క కాంపౌండ్ వాల్; పశ్చిమం: Sl No 102; ఉత్తరం: రోడ్డు; దక్షిణం: Sl No 101 కలిగిన ఆస్తి. |

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు KMBL కి చెల్లింపు చేయడంలో విఫలమైతే, KMBL చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై చర్యలు తీసుకుంటుంది, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి రుణగ్రహీతల బాధ్యత పూర్తిగా ఉంటుంది. KMBL యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పైన పేర్కొన్న ఆస్తులను బదిలీ చేయడం నుండి రుణగ్రహీతలను చట్టం ప్రకారం నిషేధించారు. పేర్కొన్న చట్టంలోని నిబంధనలను లేదా దాని కింద చేసిన నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ప్రోత్సహించిన ఏ వ్యక్తి అయినా, చట్టం ప్రకారం జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు గురవుతారు.

**తేది: 11.06.2025** ప్రదేశం: బెంగళూరు

సం/- (అధీకృత అధికారి), కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు

## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

**సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి**

**జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి**

**టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు**

కామారెడ్డి (సాక్ష్యం):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ



) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి

నారాయణఖేడ్ జూన్ 10(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ పట్టణంలోని డిపో మేనేజర్ కార్యాలయం ముందు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ




రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 10 లక్షల కు పైగా పేద,మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళుతుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు 400 ఉన్న బస్ పాస్ చార్జిని 600 కు పెంచుతూ మూడు నెలల ప్యాకేజీని 1200 నుంచి 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్సు చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్రప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ కూడా పెంచాలని ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి అశోక్, పుప్పాల అబి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

### యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో బియ్యం పంపిణీ

వరంగల్ జూన్ 10 ( సాక్ష్యం న్యూస్ ) :
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో దుర్గంపేట గ్రామం, దామెర మండలం, హనుమకొండ జిల్లాకు చెందిన గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల కుమారుడు " గునిగంటి భరత్ " పుట్టిన రోజు సందర్భంగా గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల సహకారంతో



స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండ లో ఉన్న వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ - 145 లో భాగంగా 50 కేజీల రైస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గునిగంటి వీరస్వామి - జ్యోతి, గునిగంటి భరత్, పగడాల సుమన్, ముదురుకోలా రాజశేఖర్, గొల్లపెల్లి వేణు, ఒడిదేలా మధుకర్, కక్కెర్ల రాజు, మద్ది మహేష్, సిలివేరు నరేష్, సాలంద్ర పున్నంచారీ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూమి కబ్జా

## హద్దులు ఏర్పాటు చేసి భూమిని రక్షించాలి :కలెక్టరేట్ లో గ్రామస్థుల ఫిర్యాదు

ఖానాపురం , జూన్ 10
( సాక్ష్యం న్యూస్ ):



వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ , జెడ్పిసీఈఓ , డీపీఓ , పురవాస్తుశాఖ అధికారులకు బాలుతండా వాసులు త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములపై విచారణ జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా గ్రామస్థులు బానోత్ బాలక్రిష్ణ ,గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న,ఈరు ,కిషన్ లు మాట్లాడుతూ పురాతమైన త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం వదిలి చుట్టుప్రక్కల స్థలం ,ఉప ఆలయాలను ఆక్రమించి అక్రమంగా కొంతమంది సాగుచేస్తున్నారన్నారు. ఆలయ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో సుమారు 89 ఏకరాల భూమి అక్రమణకు గురైందని విమర్శించారు. ఆలయ భూములలో మట్టి పేరుతో జెసీబీలతో మట్టి పేరుతో గుప్తనిధుల త్రవ్వకాలు చేపడుతున్నారని అధికారల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి. అక్రమణకు గురైన స్థలంలో ఇటీవల నాగదేవత విగ్రహం బయట పడడం విశేషం . ఆలయ భూములను కబ్జా చేసి దర్జాగా సాగు చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలయ అభివృద్ధికి ,ఆలయ భూముల పరిరక్షణకు



సహాకరించాలని స్థానికులు కోరారు. దేశంలోనే ప్రత్యేకత కలిగిన శ్రీ త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పురవాస్తు శాఖ ,ఎండోమెంట్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్ , పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు ,గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా , రామన్న ,టి. రాజెందర్, దెవులా ,టి.కాంతి ,మంగ్యా ,అలువాల కిరణ్ ,కదిరె ఏల్లగౌడ్ తదితరులు ఉన్నారు.

# సమస్యల అంతానికి పరిశోధనే ఆయుధం

## కెయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి

వరంగల్ జూన్ 10
(సాక్ష్యం న్యూస్ ) :
కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగంలో విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న పరిశోధక విద్యార్థుల అవగాహన తరగతుల ముగింపు కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి గ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజనీతి శాస్త్రం తో పాటు వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు గత వారం రోజుల నుంచి ఇక్కడ జరుగుతున్న అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమన్నారు. అదే క్రమంలో ఆధునిక సమాజంలో ఒక సమస్య పరిష్కరించాలంటే అది పరిశోధక విద్యార్థి పరిశోధన తోటి సాధ్యమవుతుందని భావితరాలకు ఈ సామాజిక శాస్త్రాల పరిశోధన ఎంతో ముఖ్యమైనదని పరిశోధన కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన బడ్జెట్ గాని సంబంధిత పుస్తకాలు గానీ మీకు అందుబాటులో ఉంచడానికి నా సహాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు పరిశోధక విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా అది పరిశోధన పరంగా, విద్య పరంగా వాటిని పరిష్కరించే మార్గంలో నేను ముందుంటాను మీకు ఎలాంటి సమస్య ఉన్న నాకు డైరెక్ట్ గా వచ్చి చెప్పుకోండి అని విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు సామాజిక శాస్త్రాలు సమాజ అభివృద్ధికి కీలకంగా పనిచేస్తాయి కాబట్టి కాకతీయ యూనివర్సిటీలో సామాజిక శాస్త్రాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అవగాహన తరగతులకు ప్రధాన వక్తగా హాజరైన ప్రొఫెసర్ (రిటైర్డ్ )ఎన్ విజయ కీలక ఉపన్యాసం చేస్తూ విద్యార్థులు ఈ ఆధునిక సమాచార యుగంలో, మానవుడు సేకరిస్తున్న సమాచారం పరిమితులు లేనిది. అయితే, సమాచారాన్ని గణనీయంగా ఉపయోగించేందుకు రెండు ముఖ్యమైన పద్ధతులు మనకు సహకరిస్తున్నాయి .అవి కంటెంట్ అనాలిసిస్ మరియు డేటా ప్రదర్శన ఇవి పరిశోధన, విద్య, మాధ్యమం, వ్యాపారం వంటి రంగాల్లో ముఖ్యమైన సాధనాలుగా వెలుగొందుతున్నాయి. కంటెంట్ అనాలిసిస్ అనేది సమాచారంలో దాగి ఉన్న భావాలను, ధోరణులను, లక్ష్యాలను గుర్తించి విశ్లేషించే శాస్త్రీయమైన విధానం. ఇది ముఖ్యంగా పాఠ్యాలు, ప్రసంగాలు, దృశ్యాలు, వార్తలు, సోషల్ మీడియా పబ్లికేషన్లు వంటి కమ్యూనికేషన్ కంటెంట్పై వర్తించుతుంది. ఈ ప్రక్రియ ద్వారా అనేక అంశాలను విశ్లేషించవచ్చు. ఉదాహరణకు, రాజకీయ నాయకుల ప్రసంగాల్లో ఎక్కువగా వినిపించే పదాలు ఏవి? లేదా ఒక చలనచిత్రంలో మహిళల పాత్ర ఎలా చూపబడింది? ఇవన్నీ కంటెంట్ అనాలిసిస్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇది రెండు పద్ధతులలో ఉంటుంది: మాత్రాత్మక విశ్లేషణ , గుణాత్మక విశ్లేషణ ఒకవైపు సంఖ్యల ఆధారంగా పదాల లెక్కింపులు ఉంటే, మరోవైపు అర్థవంతమైన భావాల విశ్లేషణ ఉంటుంది. ఇక డేటా ప్రదర్శన అనేది




సేకరించిన గణాంకాలను లేదా సమాచారం చూపించేందుకు ఉపయోగించే పద్ధతి. ఇది డేటాను అర్థవంతంగా, స్పష్టంగా ప్రజెంట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వర్ణనాత్మక రూపంలో, పట్టికల ద్వారా లేదా గ్రాఫిక్స్ రూపంలో ఈ మూడు ప్రధాన విధానాలలో డేటాను ప్రజెంట్ చేయవచ్చు. ఉదాహరణకు, ఓ విద్యార్థి సమూహం పరీక్షలలో సాధించిన మార్కులను బార్ గ్రాఫ్ రూపంలో చూపితే, వారు ఎక్కడ బాగా చేసి ఉండొచ్చో మనం తేలికగా గుర్తించవచ్చు. అదే డేటాను మాటల ద్వారా వివరించాలంటే కాలం, శ్రమ రెండూ ఎక్కువగా పడతాయి. అందుకే డేటా ప్రదర్శన ద్వారా దృశ్య ప్రాతినిధ్యం కలిగిన సమాచారం అందించడం ద్వారా తక్షణ అవగాహన సాధ్యం అవుతుంది. ఈ రెండు పద్ధతులు పరిశోధనలకు సూత్రధారాలుగా పనిచేస్తాయి. కంటెంట్ అనాలిసిస్ ద్వారా సమాచారంలోని లోతైన భావాలను తెలుసుకోవచ్చు. డేటా ప్రదర్శన ద్వారా అవి ఇతరులకు స్పష్టంగా వివరించవచ్చు. ఉదాహరణకు, ఒక న్యూస్ చానెల్లో రాజకీయ వార్తల కవరేజ్ను కంటెంట్ అనాలిసిస్ ద్వారా విశ్లేషిస్తే, ఏ పార్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. అదే విషయాన్ని గ్రాఫ్ రూపంలో ప్రజెంట్ చేస్తే, ప్రతి ఒక్కరికీ తేలికగా అర్థమయ్యేలా ఉంటుంది. ఈ సాంకేతికతలు విద్యార్థులకు, అధ్యాపకులకు, శాస్త్రవేత్తలకు, పాలకులకు, వ్యాపారవేత్తలకు ఒక గొప్ప సహాయ సాధనాలుగా మారుతున్నాయి. అవి సమాచారాన్ని విశ్లేషించడమే కాదు, దాన్ని పంచుకునే కళను కూడా నేర్పిస్తున్నాయి. మొత్తానికి, కంటెంట్ అనాలిసిస్ ఒక దృష్టిని ఇస్తే, డేటా ప్రదర్శన దాన్ని రూపుదిద్దే సాధనంగా మారుతుంది. ఇవి రెండూ సమాజం అర్థం చేసుకునే భాషలో సమాచారం చెప్పే శక్తివంతమైన సాధనాలు. ఆధునిక సమాజంలో డేటా శక్తిగా మారే మార్గం ఇదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం రిజిస్ట్రార్ కాకతీయ యూనివర్సిటీ , ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ డీన్ సోషల్ సైన్సెస్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ , రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు రాజనీతి శాస్త్ర ఇతర సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి

### ఎంపీ డా. కడియం కావ్య

హన్మకొండ జూన్ 10(సాక్ష్యం న్యూస్ ) :
ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో



పని చేస్తుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమీటీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి లతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమీక్ష సమావేశానికి ముందు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆసుపత్రిలోని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్యసేవలు, గదులతోపాటు ల్యాబ్ లు, పలు విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐపీ, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలన్నారు. పలువురు గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.... 16 సంవత్సరాల తరువాత మొదటిసారి కాంగ్రెస్ పాలనలోనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. అత్యవసర మందులు, బ్లడ్ హాస్పిటల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపర్చాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియజేసారు. పేషెంట్లకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ

ఖానాపురం జూన్ 10 (సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట కోర్టులో ఈనెల14 వ తేదీన శనివారము నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కారం చేద్దామని దుగ్గొండి సిఐ సాయి రమణ అన్నారు. మంగళవారం స్థానిక ఖానాపురం పోలీస్ స్టేషన్ లో పోలీసులతో లోక్ అదాలతపై సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులపై వివరాలు తెలుసుకున్నారు. వీటిలో రాజీకి వచ్చే కేసులన్నీ లోక్అదాలత లో పరిష్కరించాలన్నారు. దీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికిపోయిన ఇరువర్గాల కక్షిదారులను పిలిపించి వారితో మాట్లాడి రాజీతో పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. నర్సంపేట కోర్టులో జాతీయ లోక్ అదాలత్ జరగనుందని ఈ నేపథ్యంలో లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ మీద, మీకు తెలిసిన వాళ్ల మీద, బంధువుల మీద కాని, ఏమైనా కేసులు ఉన్నట్లయితే వాటిని రాజీ చేసుకోవచ్చని తెలిపారు. యాక్సిడెంట్, సివిల్, చీటింగ్, చిట్ఫండ్, భూ తగాదాలు, వివాహ సంబంధ, చిన్న చిన్న దొంగతనాలు, ట్రాఫిక్ చాలన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్, కుటుంబ తగాదాలు, బ్యాంక్ లావాదేవీల, టెలిఫోన్ బకాయిలు, కొట్టుకున్న, సైబర్ క్రైమ్లు సంబంధించిన కేసులను ఈ లోక్ అదాలత్ తో రాజీ చేసుకొని, చిన్నపాటి తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, భూతగాదాల కేసులను పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జమీందార్ జంపయ్య కానిస్టేబుల్ సంతోష్ కోర్టు కానిస్టేబుల్ పాశం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సాక్ష్యం




## పాకాల ఎకో టూరిజం గా అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### పాకాల సరస్సులో కలెక్టర్ బోటింగ్

ఖానాపురం జూన్ 10(సాక్ష్యం న్యూస్ ) :
పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి





క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రిక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్శిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్ కుమార్ , డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం "నీలం" కోసం..

**ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు.**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 10 జూన్:
బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా





ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, రంగారెడ్ డి-శ్రీధర్ వర్మ, భూపాలపల్లి- జోడు ప్రదీప్,మెదక్ - శేఖర్,మహబూబునగర్ - మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పంటలు సాగు చేసుకోవాలి: వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖానాపురం జూన్ 10 ( సాక్ష్యం న్యూస్ ) :
యాసంగి పంట,ఖరీఫ్ పంటలు కాలంకు అనుగుణంగా సకాలంలో సకాలంలో నాట్లు వేసుకొని, వరి పంటను ముందుగా కోసుకొని, అమ్ముకునేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని



పంటలు సాగు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు , వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా, రైతుల అవగాహన కార్యక్రమం ఖానాపురం రైతు వేదికలో జరిగింది. ఈసందర్భంగా రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి సాగు ఈ ప్రాంతంలో ఆలస్యంగా చేపట్టడం వలన ఆలస్యంగా కోతలకు వచ్చి అకాల వర్షాలతో గాని, ప్రకృతి వైపరీత్యాలతో గాని అనేకమైనటువంటి కష్టనష్టాలు రైతులు ఎదుర్కొనడం ప్రత్యక్షంగా మనం చూడడం జరిగిందన్నారు. దీనికి పరిష్కారం చూపాలనే దిశలో భాగంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తల సమక్షంలో రైతులకు పెద్ద మొత్తంలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు తదనుగుణంగా ఈ వాన కాలంలో , యాసంగిలో వరిని ఆయా వరి రకాల పరిమితిని బట్టి, నీటి వనరులను ఆధారంగా చేసుకుని సూచించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ, వరి లోపల ఈ వానాకాలం మరియు యాసంగికి అనువైనటువంటి వరి రకాలను శాస్త్రవేత్తలు సూచించిన మేరకు సాగు చేసుకుని, ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్టం వాటిల్లకుండా, సాగు పద్ధతులను పాటిస్తూ జాగ్రత్త వహించాలని రైతులకు సూచించారు. దీనితోపాటు రసాయన ఎరువులను గాని పురుగుమందులను గాని విచక్షణ రహితంగా వాడినచో సాగుభూమి పూర్తిగా సారం కోల్పోయి చౌడు భూములుగా తయారై, పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని తెలిపినారు.
ఈ కార్యక్రమంలో రైతులు వారి అనుభవాలను పంచుకుంటూ, మాకు పాకాల సరస్సు ఆయకట్టు కింద, సాగునీటిని ముందుగా విడుదల చేయాలని కోరినారు. రైతుల కోరిక మేరకు నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని , "ప్రస్తుతం పాకాల సరస్సులో సాగునీటికి అవసరమయ్యే నీరు ఉందా" అని తెలుసుకున్నారు. దానికి ఈ ఈ సుదర్శన్ నీటిపారుదల బదిలిస్తూ "ఒక టీఎంసీ నీరు నిలువ ఉందని తెలిపినారు."అయితే, రైతుల ముందస్తుగా నారు పోయుటకు మరియు నాట్లు వేసుకోవడానికి వీలుగా జూలై 1 నుండి పాకాల సరస్సు నీరు విడుదల చేసినట్లయితే, అనుకూలంగా ఉంటుందని రైతుల కోరిన మేరకు సంబంధిత, ఈ ఈ ని నీటి విడుదలకు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతుల కోసం ప్రభుత్వం అనేక వ్యవసాయ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినప్పటికీ రైతులకు ఇంకా చేయవలసినది చాలా ఉంది అని అన్నారు. ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిగిన సందర్భంలో, వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు వ్యవసాయంలో అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశోధన ఫలితాన్ని చేరవేయాలనే ఉద్దేశంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ సంపదను 2040 నాటికి,250 లక్షల కోట్లు సృష్టించాలని లక్ష్యం పెట్టుకున్నది. రైతులు వ్యవసాయం లో వాతావరణ మార్పులను అనుసరించి, అందుబాటులో ఉన్న వనరులను ఉ



పయోగించుకొని ఎగుమతికి అనువైన వరి రకాలు ఎంపిక చేసుకొని, అధిక లాభాలను అర్జించాలని వీలైనంతవరకు రైతులు నాణ్యమైనటువంటి విత్తనాలను తమంతట తామే తయారు చేసుకునే కార్యక్రమంలో భాగంగా, ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు నాణ్యమైన వరి మరియు పప్పు దినుసులకు సంబంధించిన విత్తనాలను ఉచితంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు విపరీతమైనటువంటి యూరియా, ఎరువులు, పురుగు, కలుపు మందులు నేలతో పాటు భూగర్భ జలాలు కలుషితమగునని వీటి వినియోగాన్ని సమతుల్యంగా నిర్ధారించిన మేరకే వాడాలని సూచించారు. మెట్ట ప్రాంతపు పరిశోధనా సంస్థ, శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ, వ్యవసాయంతో పాటు రైతులకు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడే, శ్రీగంధం, టేకు , మలబార్ వేప లాంటి ఫారెస్ట్రీ మొక్కలను పెంపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ఉమా రెడ్డి, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, నీటిపారుదల ఈఈ, వరంగల్,సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సంపేట కే. దామోదర్ రెడ్డి, కెవికె మామునూరు శాస్త్రవేత్త రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ,నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఖానాపూర్ క్లస్టర్ ఆశాదీప్, సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్థవంతంగా ఉండాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 10 జూన్:
మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు వివిధ సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తో 2025-26 సంవత్సరంలో



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ స్థాయిలో ఆకస్మిక సందర్శించినప్పుడు సంక్షేమ హాస్టల్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణ పటిష్ట కార్యాచరణ ద్వారా అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి విద్యాసంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్, ఉపాధ్యాయులు, కుక్, కమాటీలతో సమావేశాలు నిర్వహించుకుని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో బుష్ క్లియరెన్స్ చేపట్టాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా లైట్స్ ఉండాలని, విద్యార్థులతో ఎవరు కూడా ఇతర పనులు చేయించవద్దని, నాణ్యమైన గుణాత్మక విద్య, అందించడంతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సురక్షితమైన ఆహారాన్ని సిద్ధం చేయడానికి, కుక్, కమాటీలు, వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా మాస్కు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడంతోపాటు వంటగది పరిశుభ్రతపాటించేది వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి చాలా ముఖ్యం.పాటించి తెలిపారు వంటగది ఉపరితలాలు మరియు పనిముట్లను శుభ్రపరచడం, ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.
వంట చేసే సిబ్బందికి తప్పనిసరిగా టీ హబ్ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తద్వారా వారి హెల్త్ ప్రాబ్లమ్స్ ముందే గుర్తించవచ్చు అన్నారు. కూరగాయ నిల్వలు వంట ఉండే సామాగ్రి భద్రపరిచి విధానం, స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు.కాలం చెల్లిన వంట వండే నిత్యవసర వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని తెలిపారు. స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులు ఒక్కసారి ఓపెన్ చేసి వాడి భద్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వంట వండటం వండిన తదుపరి ఆహార నాణ్యతలను టేస్ట్ చేయడం అనేది ఫుడ్ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యతల కు సంబంధించి రిజిస్టర్ పెట్టుకుని రిజిస్టర్లో ఏ రోజుకు ఆరోజు ఫుడ్ టెస్టింగ్ చేసిన వారి పేర్లు సంతకాలతో పాటు నమోదు చేయాలన్నారు. రుచి శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించినప్పుడు వారితో సమన్వయంగా మెలగాలని ప్రభుత్వ విద్యా బోధనపై పిల్లల సత్ప్రవర్తన పై ప్రభుత్వ విద్యాసంస్థల వసతులుచర్చించుకొని, తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ కేజీబీవీలు, లలో సీసీటీవీల కెమెరాల అమరిక పూర్తయిందని పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మెరుగుపరచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి ఏ ఒక్క సంఘటన జరగటానికి వీలులేదని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించినప్పుడు వెంటనే డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కి తెలియపరచి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమయం ఇప్పుడే ప్రారంభమైందని 2025 -26 సంవత్సరంలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ పాస్ పర్సంటేజీలో గతంలో కంటే భిన్నంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ఈసారి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా విద్యార్థినీ విద్యార్థులను కేటగిరి వారీలుగా విభజించి సబ్జెక్టులలో వెనుకబడిన వారిని నైపుణ్యత గల అభ్యసన ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆర్ బి ఎస్ కే క్లీనింగ్ వైద్య పరీక్షలు పిల్లలందరికీ చేయించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు పటిష్ట ప్రణాళికతో నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**నగర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయి పరిశీలన**

వరంగల్ ప్రతినిధి 10 జూన్ (సాక్ష్యం న్యూస్ ):
స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని భద్రకాళి బండ్ తో పాటు బి ఆర్ నగర్, మడికొండ, కడిపికొండ, గోకుల్ నగర్ ప్రెసిడెన్సీ స్కూల్, రాజాజీ నగర్ కల్వర్టు



తదితర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పైన 90% పనులను పూర్తి చేయడం జరిగిందని, డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఫినిషింగ్ వర్క్, గ్రానైట్ వర్క్, లైటింగ్ తో పాటు ఎంట్రెన్స్ గేట్ పనులను వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంధం చెరువు ప్రాంతంలోని రోడ్డు పనులు, సుబేదారి ప్రాంతంలోని డొమినోస్ వద్ద కొనసాగుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు, బి ఆర్ నగర్ లో స్మార్ట్ సిటీ అంతర్గత రోడ్ పనులను కడిపికొండ, మడికొండ ప్రాంతాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ములుగు రోడ్డు ప్రాంతం లో రోడ్డు నిర్మిత పనులు గోకుల్ నగర్ లో తిరుమల బార్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డిఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి లక్ష్మారెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూంలను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో



కలిసి మంగళవారం తనిఖీ చేసారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా స్ట్రాంగ్ రూంలలో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల వివరాలు, రికార్డుల నిర్వహణ, బందోబస్తు గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్‌తో పాటు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు, రజనీకాంత్, శ్యాంసుందర్, లక్ష్మణ్, ఎండి. నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు..

### సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్

### మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

న్యూఢిల్లీ,జూన్10(సాక్ష్యం): అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

## మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు

### చర్య తీసుకోవాలంటూ డిజిపికి రఘురామ లేఖ

అమరావతి,జూన్10(సాక్ష్యం): రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన దూషణలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీశాయని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానకర భాషను ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని రఘురామ కోరారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న మహిళలను ఉద్దేశించి సజ్జల నోరు పారేసుకున్నారు. వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిశాచాలు కూడా ఇలా చేయరేమో? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు. పూర్తిగా సమన్వయంతో కమ్ముకుని కొట్టాలని ప్రయత్నిస్తోంది. ఇవేవీ సహజమైనవి కావు, వ్యవస్థీకృతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలే అని సజ్జల వ్యాఖ్యానించారు.

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

### అనంత జిల్లాలో ఘటనలపై సిఎం చంద్రబాబు సీరియస్

### పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం

అమరావతి,జూన్10(సాక్ష్యం): ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

## శ్రీకాకుళంలో ఘోర రోడ్డు ప్రమాదం

### వాహనం ఢీకొని ముగ్గురు మృతి

శ్రీకాకుళం,జూన్10(సాక్ష్యం): జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎత్తురాళ్లపాడు వద్ద కోటబొమ్మాళి-శ్రీకాకుళం మార్గంలో జాతీయరహదారిపై దూసుకొచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాకు చెందిన కొందరు సింహాచలం వెళ్తుండగా.. కాలకృత్యాల కోసం ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై కారు నుంచి దిగిన ముగ్గురిని వాహనం ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని వెంటనే చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## పోలవరం ప్రాజెక్ట్ నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదు

ఏలూరు,జూన్10(సాక్ష్యం): పోలవరం ప్రాజెక్ట్ నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయని అన్నారు. డీ వాల్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు తమకు అర్థం కాలేదని, ఎప్పటికీ పూర్తవుతుందో చెప్పలేమని నాటి వైసీపీ మంత్రులు అన్నారని గుర్తుచేశారు మంత్రి రామానాయుడు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. వర్షాకాలంలో కూడా పనులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బట్రస్ డ్యామ్ పనులు పూర్తి కావొచ్చాయని అన్నారు. ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80 శాతానికి పైగా పూర్తయ్యాయని వివరించారు. పోలవరం పనులు వేగంగా జరుగుతుంటే ఓర్వలేకే వైసీపీ మీడియా అసత్య కథనాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు మంత్రి నిమ్మల రామానాయుడు. మీడియా సమక్షంలో ప్యానల్ వెడల్పును 1.5 మీటర్లు ఉంది అంటూ, కళ్లకు కొ-÷-టటొ-చ్చినట్లు- బావర్ ప్రతినిధులు కొలిచి చూపించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డీ వాల్‌ను 1.5 మీటర్ల మందంతోనే నిర్మిస్తుంటే ప్రజలను వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ పనులను జర్మనీకి చెందిన ఎక్స్‌పర్ట్ బావర్ కంపెనీతో మేఘా కంపెనీ పనులు చేయిస్తుంటే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొమ్మినేనికి బిగ్ షాక్.. 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

గుంటూరు,జూన్10(సాక్ష్యం): అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షా యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు- తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది

### హోంమంత్రి అనిత ఇందుకు బాధ్యత వహించాలి

### కొమ్మినేని అరెస్ట్ దారుణం: మాజీమంత్రిరోజా

అమరావతి,జూన్10(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ లో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి రోజా తెలిపారు. అధికారంలో ఉన్నవాళ్లే అరాచకాలు చేస్తున్నా హోంమంత్రి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మంగళవారం రోజా మీడియాతో మాట్లాడారు. మహిళలపై దాడులు జరుగుతుంటే పవన్ స్పందించడం లేదన్నారు. హామీలు వదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రెడ్‌బుక్ పేరిట అల్లకల్లోలం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలపై దాడులు జరుగుతుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పట్టించుకోవలేదన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసు రావుపై తప్పుడు కేసు అరెస్ట్ చేశారని రోజా ధ్వజమెత్తారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్షగట్టారని, అందుకే అరెస్ట్ చేశారని విమర్శించారు. జూన్ 6న డిస్కషన్ జరిగితే కొమ్మినేని క్షమాపణలు చెప్పారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ లండన్ వెళ్తే మంత్రి నారా లోకేష్ తప్పుడు వ్యాఖ్యలు చేశారని, మూర్తి రేణుకా చౌదరి, బిఆర్ నాయుడు మాట్లాడిన మాటలపై ఎందుకు కేసు పెట్టలేదని రోజా ప్రశ్నించారు. ఏపీలో మహిళలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతున్న పరిస్థితిని ఆమె ఆవేదనతో వివరించారు. హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరుపై మండిపడుతూ.. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఏపీలో ఇప్పుడు మహిళలకు రక్షణే లేదు. హోంమంత్రి అనిత మహిళలను కాపాడలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి హోంమంత్రి పదవి ఆమె ఎందుకు చేపట్టారు..? మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా.. జగన్, భారతీ లని విమర్శించేందుకే ఆ పదవిని తీసుకున్నారా..? అంటూ రోజా తీవ్ర విమర్శలు చేశారు. అలాగే ఆమె అనంతపురం జిల్లా ఘటనను ప్రస్తావిస్తూ.. 'అక్కడ మైనర్ బాలికపై నెలల తరబడి 14 మంది టీడీపీ నేతలు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ అమానవీయ ఘటనకు కారణం కూటమి ప్రభుత్వమే. అయినా ప్రభుత్వం చొరవ చూపడం లేదు. బాధితులకు న్యాయం లభించడంలేదని



ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ స్పందించకపోవడాన్ని రోజా తప్పుపట్టారు. మహిళలపై హింస పెరిగినా, పవన్ స్పందించడం లేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ ముగ్గురూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందించకుండానే నిద్రపోతున్నారు. మౌనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇక ప్రముఖ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు పై పెట్టిన కేసులపై కూడా రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాష్ట్ర ప్రజల మనసులో నిలిచిపోయేలా నిజాలను మాట్లాడే జర్నలిస్టు. అలాంటి వ్యక్తిపై అక్రమంగా కేసులు పెట్టడం బాధాకరం. ఇది మీడియా స్వేచ్ఛపై దాడి అని అభిప్రాయపడారు.అలాగే కొమ్మినేని చాలా గొప్పవ్యక్తి అని, ఆయనపై కేసు పెట్టడం దారుణం అంటూ ప్రస్తావించారు. జగన్, భారతీ క్షమాపణలు చెప్పాలని కూటమి నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. రేణుకా చౌదరీ జగన్ ను దారుణంగా దూషించారు. వారిపై కేసులు ఎందుకు పెట్టేదని ఆవిడ ప్రశ్నించారు. కృష్ణంరాజు మాట్లాడినా మాటలు తప్పు. కొమ్మినేని పై చంద్రబాబు, లోకేష్ కు ఎప్పటినుంచో కక్ష.. అ వ్యాఖ్యలకు సాక్షి సంస్థకి సంబంధం లేదు. ఎ÷-లాన్ ప్రకారం కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు చేశారు. నన్ను బండారు సత్యనారాయణ భూతులు తిట్టారు. ఆయన పై ఎందుకు కేసులు పెట్టలేదు అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

### మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు

### ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అన్నమయ్య,జూన్10(సాక్ష్యం): అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో



పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

## కక్షసాధింపు చర్యలతో బాబు ప్రభుత్వం

**కొమ్మినేని అరెస్ట్ ఇందులో భాగమే**

**అత్యాచార ఘటనలపై చర్యలు ఏవీ**

**ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ విమర్శలు**

అమరావతి,జూన్10(సాక్ష్యం): మా ప్రభుత్వ హయాంలో అవినీతి రహిత, పారదదర్శక పాలన అందించాం.. విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం.. కానీ, చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోంది.. రెడ్ బుక్ పాలనతో ప్రభుత్వాన్ని అస్తవ్యస్తంగా మార్చారు అంటూ సోషల్ మీడియా వేదికగా ఏపీ సర్కార్‌పై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థుడు చంద్రబాబు.. ప్రజలను పూర్తిగా మోసం చేశారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి ప్రజల దృష్టి మళ్లించటానికి రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు..సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి అరెస్టు చేశారు.. చట్టానికి విరుద్ధంగా రాజకీయ కక్షసాధింపునకు దిగారు.. టీవీ చర్చలో జరిగిన దానికి కొమ్మినేనిని బాధ్యులను చేయటం ఏంటి? అప్పటికీ ఆయన చర్చను పక్క దారి పట్టకుండా నియంత్రించారు.. కానీ, చంద్రబాబు ఒక కుట్రతో దాన్ని వక్రీకరించారని



ఆరోపించారు. ఒక పథకం ప్రకారం సాక్షి మీడియా కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా దాడులను ప్రోత్సాహించారు. మహిళల గౌరవాన్ని కాపాడతామని చెబుతూ వారితోనే దాడులు చేయించారు. రాష్ట్రంలో ఈ ఒక్క సంవత్సరంలోనే 188 లైంగిక దాడులు, 15 హత్యాచార సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు.. అనంతపురం జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ గిరిజన విద్యార్థిని హత్య చేసి డెడ్‌బాడీని అడవిలో పడేశారు.. మరోచోట 14 మంది టీడీపీ కార్యకర్తలు 9వ తరగతి చదువుతున్న దళిత బాలికపై ఆరు నెలల పాటు- గ్యాంగ్ రేప్ చేశారు. ఆమె గర్భవతి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. రాజకీయ ఒత్తిడి, పోలీసుల నిర్లక్ష్యం వలన బాధితురాలి కుటుంబం రోడ్డున పడింది. మహిళలు, చిన్నారులను రక్షిస్తామన్న చంద్రబాబు వారికి ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు.. పైగా ఆడవారిని అడ్డం పెట్టుకుని రాజకీయ కక్షసాధింపునకు దిగటం చంద్రబాబుకే చెల్లింది అంటూ వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు..

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

### సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు

### 12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

అమరావతి,జూన్10(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## ఎవరిని అరెస్ట్ చేసినా 2 నెలల కారాగారం

### ఇదే కూటమి ప్రభుత్వం కుట్రలు: అంబటి

గుంటూరు,జూన్10(సాక్ష్యం): ఎవరిని అరెస్టు చేసినా.. 2 నెలలు జైలు నుంచి బయటకు రాకుండా చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసు విచిత్రమైనది.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఫొటోలు మార్ఫింగ్ చేశారని ఫిర్యాదు చేశారు. గతంలో కేసు నమోదు చేయలేదట.. మళ్లీ జనవరిలో మంగళగిరి సీఐడీకి ఫిర్యాదు చేశారు. చాలాకాలంగా రాజకీయాలలో ఉన్నారు.. కాకాణిని కసబ్ ను, -టె-ర్రరిస్టును తీసుకు వచ్చినట్లు-గా తీసుకొచ్చారని మండిపడ్డారు.. కాకాణి కారు చుట్టూ పోలీసులు కాపలాగా ఉన్నారు. డీఎస్పీ కోర్టులోకి అడ్వకేట్ల కూడా వెళ్లనివ్వలేదు. ఇలాంటి నిర్బంధాలకు పైనుంచి వచ్చిన ఆదేశాలే కారణం అని ఆరోపించారు. రాజకీయ కక్షతోనే సోమిరెడ్డి కేసు పెట్టించాడు. కాకాణిని ఇబ్బంది పెట్టాలన్నదే ప్రధాన ఉద్దేశం అని విమర్శించారు ఇక, కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు.. యాంకర్ గా ఉన్న కొమ్మినేని వారించలేదని కేసు పెట్టారు.. చట్టాలు దుర్వినియోగం చేస్తున్నారు.. ఇది చాలా దుర్మార్గమైనదని దుయ్యబట్టారు అంబటి రాంబాబు.. ఎవరిని అరెస్ట్ చేసినా రెండు నెలలు బయటకు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. డెడ్ బాడీ దొరికితే 307 కేసులు కూడా పెడతారు.. అధికారం ఉంటే తప్పుడు కేసులు పెడతారా..? అని నిలదీశారు.. పోలీసులు కూడా ఏ సెక్షన్లు కావాలంటే ఆ సెక్షన్లు పెడుతున్నారు.. పైన ఖాకీచొక్కా... లోపల పచ్చ చొక్కా వేసుకునేవారికే పోస్టింగులు ఇస్తున్నారని ఆరోపించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

### మరో ఏడుగురు దుర్మార్గుల అరెస్ట్

అనంతపురం,జూన్10(సాక్ష్యం): శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో ఓ మైనర్ బాలికపై రెండేళ్లుగా వేర్వేరుగా 14 మంది కామాంధులు అత్యాచారం చేసిన ఘటనల తీవ్ర కలకలం రేపుతోంది.. అయితే, ఈ కేసులో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది.. గతంలోనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. తాజాగా, మరో ఏడుగురు నిందితులు అరెస్ట్ చేసిన రామగిరి పోలీసులు.. పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ ఎదుట నిందితులను హాజరుపరిచారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం కేసులో పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వానికి ఆపాదిస్తూ కొన్ని మీడియాలు తప్పుడు కథనాలు రాయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.. జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లాలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రై-మ్ రేట్ 31 శాతం తగ్గినట్టు వెల్లడించారు. కాగా, మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళ్లుగా బాలిక శరీరంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టు-కోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు- అయ్యింది.. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలికపై గత రెండేళ్లుగా వేర్వేరుగా.. పలుమార్లు అత్యాచారం చేశారు కామాంధులు.. ఆమె ప్రైవేట్ పార్ట్స్ బలవంతంగా టచ్ చేస్తూ.. శరీరంపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ.. పైశాచిక ఆనందం పొందారులు.. అయితే, మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామగిరి పోలీసులు. ఈ అత్యాచార కేసును ఛేదించారు.. అందులో ఆరుగురిని అరెస్ట్ చేశారు.. ఇక, తాజాగా, మరో ఏడుగురిని అరెస్ట్ చేయడంతో.. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 13కు చేరింది..

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల,జూన్10(సాక్ష్యం): తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

– కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి



**కోదాడ జూన్ 10 ( సాక్ష్యం)** భూ భారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ అడ్లూరు గ్రామాల రైతులకు, గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలు ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ , పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఆర్ ఐ లు రాజేష్ , జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, ఇర్ల నరసింహారెడ్డి, తుమాటి నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు నాగరాజు, సోమపంగు శ్రీనివాసరావు రెండు గ్రామాల రైతులు గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీతయ్య మృతి బాధాకరం: వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరపతమ్మ సుధీర్



**కోదాడ జూన్ 10 (సాక్ష్యం)** నడిగూడెం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిపల్లి సీతయ్య మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సీతయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీలు వేరైనాప్పటికి సిద్ధాంతల కోసం పార్టీ అధికారంలో ఉ న్నా,లేకున్నా గ్రామంలో పార్టీ బలోపేతం కోసం నిజమైన కార్యకర్తగా గత ప్రభుత్వాన్ని ఓడించేందుకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో టిడిపి కలిసి పని చేయడంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ప్రజల తరపున పోరాడుతూ టీడీపీ పార్టీకి ఎంతో సేవ చేశారని సీతయ్య సేవలు మరువలేనివి అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్న శ్రీనివాస్, పల్లపు శీను, గుండు శ్రీను, గుండు లింగరాజ్ , ఎలుగూరి నాగరాజ్ , విజయ్, వంశీ, శ్రీకాంత్, మధు, దినేష్, పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ అభివృద్ధి కై నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, కూకట్పల్లి జూన్ 10 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి అల్వాల్ సర్కిల్‌కు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేశారు. హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచి మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా రానున్న మొహరం పండుగకు మౌలిక సదుపాయాలు కలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బోరా కమ్యూనిటీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు

– గీతాంజలి కేంబ్రిడ్జి పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 10 (సాక్ష్యం న్యూస్ ) :** విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో మంగళవారం గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో గీతాంజలి పబ్లిక్ స్కూల్ అత్యాధునిక హంగులతో, కేం బ్రిడ్జి సిలబస్ తో కూడిన పాఠశాలను ఏర్పాటు చేయగా భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో ఇంటర్నేషనల్ ,ఐజిసిఎస్ఈ, కేం బ్రిడ్జ సెలబస్ తో ప్రారంభించడం భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతం ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఇంత మంచి ఇంటర్నేషనల్ హంగులతో కూడినటువంటి పాఠశాలను ప్రారంభించిన గీతాంజలి స్కూల్ ఆఫ్ చైర్మన్, డైరెక్టర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. గీతాంజలి పబ్లిక్ స్కూల్ ప్రారంభంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేకుండా నాణ్యత తో కూడిన విద్య తమకందుబాటులో ఉండడం శుభపరిణామమని అన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ సకలహంగులతో కూడిన ఇంటర్నేషనల్ స్కూల్ భద్రాద్రి కొత్తగూడెం రావడం ఇదే మొదటిది అని ఏసీ గదులు, ఏసి బస్సులతో, డిజిటల్ బోర్డులతో ఇంత మంచి స్కూల్ రావడానికి సహకరించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవతో నాణ్యతతో కూడిన విద్య విద్యార్థులకు అందుతుందని ఇంత మంచి ఆలోచన చేసిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ చైర్మన్స్ వేములపల్లి సుబ్బారావు , డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా వ్యాపారంగా కొనసాగుతుందని విద్యను వ్యాపారం చేయకుండా విద్యను ఒక సేవ దృక్పథంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంటర్నేషనల్, కేంమ్ బ్రిడ్జి సిలబస్ తో , గీతాంజలి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలోని సౌకర్యాలను చూసి ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు , గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు – జయశ్రీ , ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,పల్లేల సోమేశ్వర్ రావు ,బుడిగె మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో మద్యం సేవించిన ఒక వ్యక్తికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టుబడిన వా రిని కౌన్సిలింగ్ చేసి మంగళవారం కోర్టు ఎదుట హాజరపరచగా దేరంగుల ఎర్రన్న తండ్రి పేరు అబ్బన్నమామిడిపల్లి గ్రామానికి చెందిన ఇతనికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ శ్రీ గట్టు గంగాధర్ శిక్ష విధించిన నట్లుగా ఆయన తెలిపారు.

**న్యూసెన్స్ కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష**

ఆర్మూర్ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి పట్టణంలో జులాయిగా తిరుగుతూ ద్విచక్ర వాహనం పై న్యూసెన్స్ చేసిన అబ్దుల్ అన్సర్ తండ్రి పేరు అబ్దుల్ అజీమ్ గోల్డ్ బంగ్లా సమీపంలోనిఔటుగల్లికి చెందిన వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మంగళవారం కోర్ట్ నందు హాజరపరచగా 8 రోజుల సాధారణ జైలు శిక్ష ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ గట్టు గంగాధర్ శిక్ష విధించినారు.

## సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ జూన్ 10 (సాక్ష్యం న్యూస్).**అల్వాల్ డివిజన్ పరిధిలోని ఎం ఇ ఎస్ కాలనీ, రంగధామ నగర్ లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సిసి రోడ్డు పనులను తొందరగా పూర్తి చేయాలని, పనులలో నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామారావు, యాదగిరి, సాజిద్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 10 జూన్** మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు, నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోహౌసింగ్ పీడీ మాణిక్యం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి

## మండల్ బీజేపీ ఉపాధ్యక్షునిగా లక్ష్మయ్య గౌడ్

**హైదరాబాద్, సాక్ష్యం జూన్ 10** ..హుజూర్ నగర్ నియోజకవర్గ గరిడేపల్లి మండల్ బీజేపీ ఉపాధ్యక్షునిగా గరిడేపల్లి మండలం



మర్రికుంట గ్రామానికి చెందిన కుక్కడపు లక్ష్మణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం బీజేపీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీ నిర్వహించి నియామక పత్రాన్ని లక్ష్మణ్ గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ నన్ను గుర్తించి హుజూర్నగర్ నియోజకవర్గ గల్లేపల్లి మండల ఉ పాధ్యక్షులుగా ఎన్నుకున్న బిజెపి నూతన మండల కమిటీ సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీలత రెడ్డికి, మండల కమిటీ పెద్దలకు పార్టీ సీనియర్లకు బుబ్బ భాగ్యరెడ్డి, శానంపూడి సైదిరెడ్డి. తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ కార్యకర్తను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం అందించాలి



**కోదాడ జూన్ 10 (సాక్ష్యం)** శుచి శుభ్రతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా అందించాలని పాఠశాల ఆవరణలో టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు పున: పారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వహణ తీరుతన్నులను మరియు పరిసరాల పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణనిస్తూ ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే మెరుగుగా పరిశుభ్రత పైన రుచికరమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉసుకుల రామారావు, జి రాజు, డి వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్ ఆజిముద్దీన్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల వంట నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లు సిఆర్పిలు సీతారాం, సురేష్, శ్రీను ఏం ఐ ఎస్ శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అన్నదానం



**కోదాడ జూన్ 10 (సాక్ష్యం)** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ జన్మ దిన సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ కోదాడ ల సంయుక్త సహకారం తో కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు సిబ్బందికి 200 మందికి అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయనైనది.వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు ఇరుకుళ్ల రామకృష్ణకు జన్మ దిన శు భాకాంక్షలు తెలియజేశారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు వెంపటి నాగలక్ష్మి,సెక్రటరీ వంగవీటి సుజాత,కోశాధికారి వంకాయల స్వాతి,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐపీసి పబ్బా గీత, లోకేశ్, ఆర్ ఈ సి కొండూరి మాధవి, ఆర్ యస్ బోనాల సైదారావు,జడ్ సి లు వంగవీటి నాగరాజు, టి .మంజుల, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,బండారు శ్రీనివాసరావు,ఓరుగంటి రమాదేవి, యాదా రాణి , వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు చందూరి నాగమల్లేశ్వరరావు, గౌరవ సలహాదారు దేవరశెట్టి శంకర్రావు, వెంపటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 10 జూన్** మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్‌లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు,నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై మండల స్థాయి అవగాహన సదస్సు

– మరిపెడప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి





**మహబూబాబాద్ జిల్లా సాక్ష్యం న్యూస్ 10 జూన్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ విజయ, మున్సిపల్ కమీషనర్ నరేష్ రెడ్డి, ఎంపీవో సోమ్లాల్ సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్ రవి మాట్లాడుతూ నీటి ద్వారా వ్యాపించే వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ చికిత్స అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ వారీగా రోగ నియంత్రణ చర్యలు, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు, తాగునీటి పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలు, దోమల నియంత్రణకు చేపట్టాల్సిన స్ప్రే కార్యక్రమాలు, రోగుల సంరక్షణ మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిదంగా టీబీ ముక్తా భారత్ కార్యక్రమం లో భాగంగా టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి టీబీ ని అంతం చేయలని కోరారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి అధికార అధికారి తమ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ పల్లె దవాఖాన సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సూపెర్వైసోర్స్, ఏ ఎన్ ఎం ఎస్, అంగన్వాడీ సూపెర్వైసోర్, తదితరులు పాల్గొన్నారు

## పోతిరెడ్డిపల్లి ప్రజలకు బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు



**సాక్ష్యం న్యూస్ ఆత్మకూరు ఎం** ఈరోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి, చెక్కులను , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా గ్రామానికి ఒకరి చొప్పున పంపిణీ చేయడం జరిగింది. . పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు తీసుకున్న వ్యక్తులు మక్తాల యాదమ్మ మరియు కన్నెబోయిన పద్మ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మక్తాల మంగమ్మ భర్త ఐలయ్య మక్తాల లక్ష్మి భర్త శ్రీశైలం నరాముల లక్ష్మి భర్త సింహాద్రి కోల కళమ్మ భర్త ముత్యం చెక్కులు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్ నాగుల సత్యనారాయణ యాదవ్ నాగుల కుమారస్వామి యాదవ్ కడకంచి కుమార్ మరియు కన్నెబోయిన వెంకటయ్య మక్తాల శ్రీశైలం గౌడ్ మక్తాల నరేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో బురహాన్ పురం గ్రామస్తులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోనిబురహాన్ పురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూలు హెడ్మాస్టర్ రమ ఉపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయురాలు విజయ బురహాన్ పురం గ్రామ స్తులు విద్యార్థులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు బురహాన్ పురం గ్రామస్తులు యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ప్రభుత్వం కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు వినియోగించుకోకుండా ప్రవేట్ పాఠశాల బాధపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం మోయలేక పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉన్నది ఉన్నదని వారు మాట్లాడుతూ అన్నారు ఎలాంటి ఫీజుల భారం లేకుండా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఉంటుందని ప్రభుత్వ బడిలో విద్యార్థులని చేర్పించాలి గ్రామంలో ప్రతి ఒక్క పేరెంటు ఐదుగురిని జాయిన్ చేపించే బాధ్యత తీసుకోవాలని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో జంపెల్లి అనిత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బోర గంగయ్య ,ఆబోతు మమత ,ఆబోతు రవళి ,విజయ, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో మమ్మురంగా గ్రామ రెవెన్యూ సదస్సులు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (సాక్ష్యం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం- 2025, జిల్లాలో గ్రామ రెవెన్యూ సదస్సులు మమ్మురంగా కొనసాగుతున్నాయి, గత ధరణి పోర్టల్ ద్వారా ఎలాంటి మార్పులు, చేర్పులు చేయలేని పరిస్థితులు గతంలో ఉండేవి ప్రస్తుతం సామాన్య రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు విధానం వివిధ రూపాలలో తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో అన్ని రెవెన్యూ గ్రామాలలో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం 4 వరకు ఈ సదస్సులు కొనసాగుతున్నాయి, రెవెన్యూ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి గ్రామ సభలను నిర్వహిస్తుంది. జిల్లా యంత్రాంగం, సంబంధిత తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక హెల్ప్ డేస్కులు ఏర్పాటు చేసి రైతులకు ముందస్తు సమాచారం అందించి గ్రామసభల నిర్వహణకు ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకుంటుంది.

## కార్పొరేట్ సాయిజెన్ నాచారం పటేల్ కుంట చెరువు పరిశీలన



సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 10.. సుమారు సంవత్సర కాలంగా నాచారం పటేల్ కుంట చెరువు లో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగిపోవడం వల్ల చెరువు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన దోమల సమస్యతో ప్రజలనేక అవస్థలు పడుతున్నారు. అనారోగ్యం పాలవుతున్నారు. గుర్రపు డెక్క తీసేందుకు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది దీనికి కారణం గుర్రపు డెక్క తీసేందుకు ఈ చెరువులో ఎఫ్ టి సి మెషిన్ పనిచేయకపోవడం. కార్మికులే చెరువులో దిగి గుర్రపు డెక్కను ఇదివరకు తొలగించేవారు కానీ గత కొద్ది నెలల క్రితం జిహెచ్ఎంసి లోని ఒక చెరువులో గుర్రపు డెక్క తొలగిస్తున్న కార్మికులు అకస్మాత్తుగా చెరువు లోపల మునిగిపోవడం జరిగింది.అప్పటినుండి చెరువు లోపలికి ఎవరు దిగొద్దు అని కమిషనర్ ఆదేశాలు ఉండడంతో ఎటు ఏం చేయలేని పరిస్థితిలో అధికారులు అలాగే ఎంటమాలజీ సిబ్బంది వీలైనంత మేర చెరువు చుట్టూ ఉన్న గుర్రపుడెక్కడు మాత్రమే తొలగించడం జరుగుతుంది.ఈ సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహతో చెరువులో నీళ్లు పెరిగేలా చూసేందుకు చెరువులోని నీళ్లు వెళ్లే బ్రిడ్జి వద్ద ఆనకట్ట ఏర్పాటు చేయమని సూచించడం జరిగింది. ఒకసారి చెరువులో నీళ్లు పెరిగిన తర్వాత ఎఫ్ టి సి యంత్రం ద్వారా చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా పటేల్ కుంట చెరువు లోనికి వస్తున్న మురుగునీరుని చెరువు లోనికి వెళ్లకుండా చెరువు పక్క నుండి కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో సివరేజ్ డైవర్షన్ పైపులైను ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ పనులు కొంత మిగిలి ఉండడం వల్ల ఇవన్నీ ఇబ్బందులు వస్తున్నాయని ఆ మిగిలిన పనులు పూర్తి చేయించి చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తానని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఒకసారి ఈ పని పూర్తయిన తర్వాత చెరువులో నీరు బయటికి వెళ్లి చెరువు పూర్తిగా ఎండిపోతుంది.అప్పుడు చెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్క అలాగే పూడిక కూడా తొలగించి పటేల్ కుంట చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలియజేశారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఓయూ విద్యార్థి నేత డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 10... తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేత, ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ తనను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడానికి కృషిచేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్,నా సోదరులు నాకు వెన్నంటి నిలబడిన ఎం సత్యం గౌడ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.



## ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు

### - పండుగ వాతావరణంలో పాఠశాలలు పునర్ ప్రారంభించారు
### - మనఊరు - మనబడి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి
### - ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (సాక్ష్యం న్యూస్) జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,తో కలిసి హాజరయ్యారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ అందించాలనీ, సూచించినందున, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతులు సబ్జెక్టుల వారిగా నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు పిల్లలకు తెలియపరచి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరి విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఒక పండగ వాతావరణం లో పాఠశాలలు ప్రారంభించాలని పరిసరాలను పరిశుభ్రంగా సానిటేషన్ చేయాలన్నారు, వేసవి సెలవులు ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు టీచర్లకు ఫిజికల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పిల్లలకు మంచి విద్య బోధనలు అందించేందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు, రాష్ట్రంలోనే జిల్లా విద్యాశాఖ మొదటి స్థానంలో నిలిచినందున అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాదిలలో అదేవిధంగా ముందస్తు ప్రణాళికలతో సాగాలని అన్నారు, ఈ సమీక్షలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై అనేక ముఖ్యమైన అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

**బడి బాట ప్రగతిపై నివేదిక:**

రోజువారీ అడ్మిషన్ డేటా, పాఠశాలవారీగా విద్యార్థుల నమోదు ఆదేశించారు.

**అంగన్వాడీ నుండి విద్యార్థుల నమోదు:**

కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో అంగన్వాడీల నుండి విద్యార్థులందరినీ మన ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని ఆదేశించారు.

**జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు:**

మండలాల్లోని జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల వివరాలు, ఇప్పటికే ప్రారంభించినవి, త్వరలో ప్రారంభించబోయేవి గురించి ఏ రకమైన ప్రణాళికల ద్వారా ఆ పాఠశాలలను పున ప్రారంభించాలని కోరారు,

**ఇంటర్మీడియట్ అడ్మిషన్ వివరాలు:**

పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటర్ కాలేజీలలో అడ్మిషన్ వివరాలు, ఇంకా నమోదు కాని విద్యార్థుల వివరాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ వారికి అందజేసి అందరు విద్యార్థులు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు.

**గ్రాండ్ పేటీఎం %ఽ% పాఠశాల పరిశుభ్రత:**

జూన్ 12న నిర్వహించబోయే గ్రాండ్ పేటీఎం యొక్క యాక్షన్ ప్లాన్, పాఠశాలలు శానిటేషన్ వాటర్ ఫెసిలిటీ సివిల్ వర్క్స్ ఎలక్ట్రిఫికేషన్ అన్ని తరగతుల పరిశుభ్రం చేయాలన్నారు,

విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యత గల విద్యాప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా పాఠశాలలన్నిటిని మన వసతులను సౌకర్యాలను తల్లిదండ్రులకు చూపించాలని అవగాహన కల్పించారని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మహంకాళి బుచ్చయ్య, డి సి బి సెక్రటరీ బాలాజీ, డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఏసీ సంతోష్, డి సి బి అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ , ముజాహిద్, పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (సాక్ష్యం న్యూస్) కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మాతృ మరణాల నివారణపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు సంబంధిత సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ స్త్రీ శిశు మరణాలను తగ్గించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు, వైద్య చికిత్స నిమిత్తం ం వచ్చే వారికి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సబ్ సెంటర్ల వారిగా వివరాలను గర్భిణీ స్త్రీల వివరాలు సేకరించాలని ప్రభుత్వ సూచనల ప్రకారం ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు, వారికి కావలసిన వైద్య సూచనలు సలహాలు అందిస్తూ హై రిస్క్ కేసులు ఉన్నట్లు అయితే సంబంధిత ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయాలన్నారు, వారు ఇచ్చే సూచనలు, మందులు వాడుతున్న విషయాన్ని సరి చూసుకోవాలన్నారు, మెటర్నల్ మరణాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో డాక్టర్ రవి రాథోడ్ డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమీల రావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరు సూపర్డెంట్ డాక్టర్ వీరన్న హెచ్ ఓ డి ప్రొఫెసర్ గానకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగపాణి డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సురేష్ డాక్టర్ మౌనిక డాక్టర్ జ్వేలిత డాక్టర్ విరాజిత డాక్టర్ ప్రవీణ్, ఓబిలిశెట్టి రామకృష్ణ, అనిల్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ సిస్టర్లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (సాక్ష్యం న్యూస్) హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండల స్థాయి ప్రత్యేక అధికారులకు ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రీషలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు ఆదేశాలు జారీ చేశామని, అందులో భాగంగానే రానున్న రెండు మూడు రోజుల్లో పాఠశాలలు పునర్ ప్రారంభం నేపథ్యంలో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, వసతి గృహాలు లలో ప్రత్యేక సానిటేషన్ నిర్వహించాలని అందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పై అంశాలను పరిశీలించి తనిఖీ చేయాలని ఆదేశించారు, ప్రభుత్వం పిల్లలకు అందించే విద్యలో అత్యున్నత ప్రమాణాలతో విద్య బోధనలు అందించాలని, అందుకు పరిసర ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,వాతావరణం లో మార్పులు వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాలు ,పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించి ముందస్తు వైద్య శిబిరాలను నిర్వహించాలని సమస్యత్మక ప్రాంతాలను గుర్తించి వారికి అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న బలవర్ధకమైన న్యూట్రిషన్ ఫుడ్ పక్కాగా అమలు చేయాలని నూతనంగా తెలిపిన సూచనల ప్రకారం మెనూ పాటించాలన్నారు, జిల్లాలోనీ (18) లలో ప్రత్యేక అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ప్రకారం విద్యాసంస్థలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, తదితర ప్రదేశాలలో జరుగుతున్న శానిటేషన్లను పరిశీ లించి, సిద్ధపరుస్తున్నారన్నారు





# నా జిడ్డు బ్యాటింగ్ వల్లే పంజాబ్‌కు ఓటమి

## యువ బ్యాటర్ నెహాల్ వధేరా

ఐపీఎల్ 2025 ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓటమికి తన బ్యాటింగ్ వైఫల్యమే ప్రధాన కారణమని యువ బ్యాటర్ నెహాల్ వధేరా అన్నాడు. తాను ఇంకాస్త మెరుగ్గా ఆడి ఉంటే పంజాబ్ విజయం సాధించేదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన పంజాబ్ కింగ్స్.. 11 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరింది. కానీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో ఓటమిపాలై తృటిలో టైటిల్ చేజార్చుకుంది. 191 పరుగుల లక్ష్యచేధనలో 18 బంతులాడిన నెహాల్ వధేరా 15 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(1) కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. దాంతో శశాంక్ సింగ్(30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 61) ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫైనల్ మ్యాచ్‌పై స్పందించిన నెహాల్ వధేరా.. తమ ఓటమికి పిచ్ కండిషన్స్‌ను సాకుగా చూపించలేనని స్పష్టం చేశాడు. తాను వేగంగా ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. 'ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. ఆ సమయంలో నేను ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేసుంటే ఖచ్చితంగా విజయం సాధించేవాళ్లం. పిచ్‌ను నేను నిందించను. ఎందుకంటే ఇదే వికెట్‌పై ఆర్‌సీబీ 190 పరుగులు చేసింది. నేను ఆటను ఆఖరి వరకు తీసుకెళ్తాం అనుకున్నాను. చివరి వరకు క్రీజులో ఉండి విజయలాంఛనాన్ని పూర్తి చేయాలని భావించాను. కానీ అలా చేయలేకపోయాను.నేను ఇప్పటి వరకు ఆడిన టోర్నీల్లో వేగంగా ఆడిన ప్రతీసారి ఆశించిన ఫలితం దక్కింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో మాత్రం ప్రతికూల ఫలితం ఎదురైంది. కొన్ని రోజులు మన ఆటకు అనుకూలించవు. ఆ రోజు కూడా నాకు కలిసి రాలేదు. ఇందుకు నాకు ఎలాంటి పశ్చాతాపం లేదు. వికెట్లు పడుతున్నా.. ఆటను చివరి వరకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాను. కానీ నేను ఇంకొంచెం వేగంగా ఆడాల్సింది. ఈ ఓటమి ద్వారా నేను నేర్చుకున్న విషయం ఇదే. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితుల్లో వేగంగా ఆడే ప్రయత్నం చేస్తాను.రెండో మ్యాచ్‌లోనే నాకు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడే అవకాశం దక్కుతుందని అస్సలు ఊహించలేదు. అదృష్టవశాత్తూ.. ఆ మ్యాచ్‌లో మేం ముందుగా బౌలింగ్ చేశాం. ఛేజింగ్ సమయంలో రింకీ పాంటింగ్ వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగాల్సి ఉంటుందని చెప్పాడు. నేను గత ఇంటర్వ్యూలో చెప్పినట్లుగా నా దగ్గర ఒక్క క్రికెట్ కిట్ మాత్రమే ఉండేది. ఐపీఎల్‌కు కూడా ఒక్క కిట్‌తోనే వచ్చాను. సాధారణంగా ఆటగాళ్లు ఎక్స్‌ట్రా కిట్‌తో వస్తారు. నేను మాత్రం ఒక్క కిట్‌తోనే ఆడాలనుకున్నాను. ఆ మ్యాచ్‌లో నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. నేను నేరుగా రికీ పాంటింగ్ వద్దకు వెళ్లాను. మ్యాచ్‌ను ముగించాలని రికీ పాంటింగ్ చెప్పారు. నేను ముగిస్తానన్నాను. సహజంగా ఆడుతూ లూజ్ బాల్స్‌ను బౌండరీకి తరలించాను.'అని నెహాల్ వధేరా చెప్పుకొచ్చాడు.

# అశ్విన్‌కు భారీ ఫైన్

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు షాక్ తగిలింది. అంపైర్‌పై కోపం ప్రదర్శించినందుకు అతడికి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. ఏంటీ ఐపీఎల్ టోర్నీ ముగిసింది కదా, మరి ఫైన్ ఎలా పడింది అనుకుంటున్నారా? మరి ఇది ఏ మ్యాచ్‌లో జరిగిందంటే??అశ్విన్ ప్రస్తుతం 2025 తమిళనాడు ప్రీమియర్ లీగ్ టోర్నీలో ఆడుతున్నాడు. ఇందులో అశ్విన్



దుండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. టోర్నీలో భాగంగా సోమవారం దుండిగల్ డ్రాగన్స్ - ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిజాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌లో సాయి కిషోర్ బంతిని స్వీప్ ఆడబోయిన అశ్విన్‌ను అంపైర్ ఎల్‌బీడబ్ల్యూగా ఔటిచ్చాడు. 5వ ఓవర్లో ఐదో బంతిని అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా, బాల్ ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా, బౌలర్ అప్పీల్ చేశాడు. ఫీల్డ్ అంపైర్ కృతిక వెంటనే ఔటిచ్చింది. లెగ్ స్టంప్ అవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే రెండు రివ్యూలు వాడేయడంతో, సమీక్ష తీసుకోడానికి ఛాన్స్ లేకుండా పోయింది.దీంతో తనను ఔటివ్వడంతో అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ సహనం కోల్పోయిన అశ్విన్, బ్యాట్‌ను బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు. అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ తాజాగా చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. ఇందులో 10 శాతం అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు, 20 శాతం పరికరాలు ధ్వంసం చేసినందుకు ఫైన్ పడింది.



# ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో ధోనికి చోటు

మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేరాడు, ఇది అతని అద్భుతమైన క్రికెట్ కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఈ హోదా అందుకున్న ఏడుగురు క్రికెటర్లలో ఎంఎస్ ధోని కూడా ఉన్నారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం ప్రకటించింది. వీరిలో మాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా), హాషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) వంటి గొప్పవారు ఉన్నారు. ఈ గౌరవం అందుకున్న తర్వాత ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ తరాల క్రికెటర్ల సహకారాన్ని గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నా పేరు రావడం గౌరవంగా ఉంది. అలాంటి ఆల్ టైమ్ గ్రేట్స్‌తోపాటు నా పేరును చూడటం అద్భుతమైన అనుభూతి. " అని ధోని అన్నారు . ఒత్తిడిలో ధోని సహనం, సాటిలేని నైపుణ్యాలతోపాటు, చిన్న ఫార్మాట్లలో అతని మార్గదర్శక నైపుణ్యాలతో, ఎంఎస్ ధోని ఆటలో గొప్ప ఫినిషర్లు, నాయకులు, వికెట్ కీపర్లలో ఒకరిగా పేరు పొందారని చెప్పుకొచ్చింది. అటువంటి పరిస్థితిలో, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చడం ద్వారా అతన్ని గౌరవించింది. "భారతదేశం తరపున ధోని 17,266 అంతర్జాతీయ పరుగులు, 829 వికెట్లు(వికెట్ల వెనకాల), వివిధ ఫార్మాట్లలో 538 మ్యాచ్‌ల గణాంకాలు అతని ప్రతిభను మాత్రమే కాకుండా అసాధారణమైన స్థిరత్వం, ఫిట్‌నెస్‌ను ప్రతిబింబిస్తాయి" అని ఐసిసి ఒక ప్రకటనలో తెలిపింది.భారత క్రికెట్ సంధి దశలో ఉన్నప్పుడు అద్భుతమైన కెప్టెన్ గా రాణించడాని ఐసీసీ కొనియాడింది. ముఖ్యంగా 2004లో అరంగేట్రం చేసిన ధోనీ.. తన రాకను ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత 2007 వన్డే ప్రపంచకప్ లీగ్ దశలో భారత్ ఇంటిముఖం పట్టడంతో తీవ్రమైన నిరాశ స్థితిలో ఉన్నప్పుడు ధోనీ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. తొలిసారిగా నిర్వహించిన ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో టైటిల్ ను భారత్ నెగ్గింది. ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై ఉత్కంఠభరిత విజయం సాధించింది. దీంతో కెప్టెన్ గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ తర్వాత టీమిండియా మరిన్ని శిఖరాలు అధిరోహించడంలో కీలక పాత్ర పోషించాడు. 1983లో వన్డే ప్రపంచకప్ గెలిచాక, మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీమిండియా ఆ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే గెలుచుకుంది. ఆ తర్వాత రెండేళ్లకు 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ధోనీ సారథ్యంలో ఎంతోమంది మెరికల్లాంటి క్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, ఆర్పీ సింగ్, రాబిన్ ఉతప్ప, దినేశ్ కార్తీక్ లాంటి వాళ్లు సత్తా చాటారు. ఇక 2019లో అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు ప్రకటించాక, ప్రస్తుతం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ఇక తనకు హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవం దక్కడంపై ధోనీ ఆనందం వ్యక్తం చేశాడు. తరతరాలుగా మేటి ఆటగాళ్లను ఈ జాబితాలో చోటు దక్కించుకుంటున్నారని, తన పేరు కూడా ఈ లిస్టులో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు.

# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్.. 18 మంది సభ్యులతో భారత జట్టు

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా



ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది.
కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది.
టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్.. అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్విని కుమార్, అశ్విని కుమార్.

# నలుగురు ఆటగాళ్లను వదిలేసిన లక్నో

ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తీవ్రంగా నిరాశపరిచింది. పేలవ ఆటతీరుతో ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసి ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రూ. 27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చిన రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. అతనితో పాటు ఇతర ఆటగాళ్ల వైఫల్యం లక్నో విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే జట్టు బలహీనతలపు అధిగమించడంపై లక్నో సూపర్ జెయింట్స్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు



జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉ ంది.లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌నే వేలంలోకి వదిలేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. అతనికి సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. కానీ అతను మాత్రం 14 మ్యాచ్‌ల్లో 24.45 సగటు 133.17 స్ట్రైక్‌రేట్‌తో 269 పరుగులు చేసింది. ఇందులో ఓ సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ ఉంది. తమ ఆఖరి మ్యాచ్‌లో పంత్ శతకంతో చెలరేగాడు. కానీ ఈ మ్యాచ్‌లోనూ ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. మరోవైపు కెప్టెన్‌గా కూడా రిషభ్ పంత్ విఫలమయ్యాడు. భారీ ధర నేపథ్యంలో అతన్ని వేలంలోకి వదిలేసి తక్కువ ధరకు మళ్లీ తీసుకునే ప్రయత్నం కూడా చేయవచ్చు.ప్రతిభావంతమైన పేసర్ అని, అత్యంత వేగంతో బౌలింగ్ చేయగలిగే సామర్థ్యం ఉందని మాయంక్ యాదవ్‌కు లక్నో సూపర్ జెయింట్స్ గత మూడు సీజన్లుగా అండగా నిలుస్తోంది. అతను మాత్రం జట్టుకు భారంగానే మారాడు. తరుచూ గాయాల బారిన పడుతూ జట్టుకు దూరమవుతున్నాడు. ఎక్స్‌ట్రా పేస్‌ను రాబట్టే విషయంలో ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెడుతూ గాయాల బారిన పడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకోగా.. అతను రెండు మ్యాచ్‌లు ఆడి రెండు వికెట్లు మాత్రమే తీసి గాయంతో జట్టుకు దూరమయ్యాడు. తరుచూ గాయాల బారిన పడుతున్న మయాంక్ యాదవ్‌కు వచ్చే సీజన్ ముంగిట లక్నో గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.7.50 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన డేవిడ్ మిల్లర్ సైతం తీవ్రంగా నిరాశపరిచాడు. 11 మ్యాచ్‌లు ఆడిన అతను 30.60 సగటుతో 153 పరుగులే చేశాడు.అతని అత్యధిక స్కోర్ 27 పరుగులు మాత్రమే. విధ్వంసకర ఫినిషర్‌గా గుర్తింపు పొందిన మిల్లర్.. ఈ సీజన్‌లో తన బాధ్యతను నిర్వర్తించలేకపోయాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఆటగాడిని లక్నో తీసుకోవచ్చు.మాయంక్ యాదవ్ తరహాలోనే తరుచూ గాయల బారిన పడి జట్టుకు దూరమవుతున్న మోహ్‌సిన్ ఖాన్‌ను కూడా లక్నో వదిలేసే అవకాశం ఉంది. రూ. 4 కోట్లకు మోహ్‌సిన్ ఖాన్‌ను తీసుకోగా.. అతను సీజన్ ఆరంభానికి ముందే గాయంతో జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకున్నారు. గాయాల బెడద నేపథ్యంలో మోహ్‌సిన్ ఖాన్‌కు కూడా లక్నో ఉద్వాసన పలికే ఛాన్స్ ఉంది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన

# నికోలస్ పూరన్

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేశాడు. ఇది ఎంతో



కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.విండీస్ టీమ్‌లో నికోలస్ పూరన్‌ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్ 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు.క్రికెట్ వెస్టిండీస్ నికోలస్ పూరన్‌ను 'గేమ్-ఛేందర్' అని ప్రశంసించింది. క్రికెట్‌కు, వెస్టిండీస్ జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృష్టికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉ న్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా.
మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్నీ నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు.
నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు.
వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉ న్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.

## ఆర్సీబీకి కర్ణాటక హైకోర్టులో దక్కని ఊరట

బెంగళూరు చిన్నస్వామి తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి కర్ణాటక హైకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆర్సీబీ మేనేజర్‌కు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన తీర్పును బుధవారం (జూన్ 11వ తేదీకి) రిజర్వ్ చేసింది. చిన్నస్వామి తొక్కిసలాట ఘటనపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. కర్ణాటక హైకోర్టు మంగళవారం నాడు (జూన్ 10న) మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లేకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. జూన్ 11 వరకు రిజర్వ్ చేయాలని కోర్టు సూచించింది. జూన్ 6న పోలీసులు సోస్లేను అరెస్టు చేశారని తెలిసిందేఆర్సీబీ మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లే తనను అరెస్ట్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఆర్సీబీ మేనేజర్ సోస్టేకు కోర్టులో ఊరట దక్కలేదు. ఇప్పుడు ఈ కేసులో తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. సోస్లే తన అరెస్టు చట్టవిరుద్ధమని మధ్యంతర బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ ఆదేశాల ద్వారా పోలీసులు ప్రభావితమై అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటక హైకోర్టు సోస్లేకు బెయిల్ నిరాకరించింది.%=జదీ% ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచింది. ఐపీఎల్ చరిత్రలో అది వారికి తొలి ఐపీఎల్ ట్రోఫీ. మరుసటి రోజు (జూన్ 4న) విన్నింగ్ సెలబ్రేషన్ చేయాలని ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. దాంతో ట్రోఫీని చూడటానికి, ఆర్సీబీ జట్టు విక్టరీ వేడుకలో భాగం కావాలనుకున్నారు. చిన్నస్వామి స్టేడియం వద్దకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో స్టేడియం వ్ద తొక్కిసలాట జరగడంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలలో భాగంగా పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఇస్తామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే నష్టపరిహారం పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారికి రూ.25 లక్షలు నష్టపరిహారంగా అందజేస్తుంది. ఫ్రాంచైజీ %=జదీ% కూడా మరణించిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రకటించింది.

# కుబేర' చాలా స్పెషల్ ఫిల్మ్

## ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ ఈ సినిమాలో చేశాను
## సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది
## 'పీ పీ డుమ్ డుమ్' సాంగ్ లాంచ్ ఈవెంట్ లో సూపర్ స్టార్ ధనుష్

**-'కుబేర' వెరీ డిఫరెంట్ ఫిల్మ్. శేఖర్ కమ్ముల అద్భుతంగా తీశారు. జూన్ 20న తప్పకుండా చూడండి. అందరూ ఎంజాయ్ చేస్తారు: కింగ్ నాగార్జున**

**- 'కుబేర'లో నా క్యారెక్టర్ అందరినీ సర్ ప్రైజ్ చేస్తుంది. నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా కుబేర: హీరోయిన్ రష్మిక మందన్న**

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'పీ పీ డుమ్ డుమ్' పాటని ముంబయిలో గ్రాండ్ గా లాంచ్ చేశారు.



సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో ధనుష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. కుబేర చాలా స్పెషల్ ఫిలిం. చాలా డిఫరెంట్ ఫిలిం. నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. ఈ సినిమా షూటింగ్ ఫెంటాస్టిక్ ఎక్స్పీరియన్స్. నాగార్జున గారితో కలసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా పాజిటివ్ టీం తో కలిసి పని చేసాం. ఈ సినిమాలో బెగ్గర్ క్యారెక్టర్ ని ప్లే చేశాను. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశా' అని చెప్పను (నవ్వుతూ). మా డైరెక్టర్ గారిని ఫాలో అయ్యాను. శేఖర్ గారు బ్రిలియంట్ డైరెక్టర్. ఇలాంటి క్యారెక్టర్ ని నేను ఇప్పటివరకు చేయలేదు. డైరెక్టర్ శేఖర్ గారు వెరీ ప్యూర్ పర్సన్. ఆయన కారణంగానే ఈ సినిమా చేశాను. ఆయన 20 నిమిషాలు ఈ కథ చెప్పారు. ఆయన ఎనర్జీ నాకు చాలా నచ్చింది. వెంటనే ఓకే చేశాను. చాలా హానెస్ట్ గా తీసిన సినిమా ఇది. ఈ సినిమా నా బాల్యాన్ని గుర్తుకు తెచ్చింది. ఓ డంప్‌యార్డ్‌లో దాదాపు 7 గంటలపాటు నేను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నాం. అక్కడ అంతసేపు ఉన్నా ఆమె బాగానే ఉంది. 'నాకేం వాసన రావట్లేదు' అని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ). ఇలా ఎన్నో మంచి జ్ఞాపకాలు పంచిందీ కుబేర. జూన్ 20న ఈ సినిమాని చూడండి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.

హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీరందరూ చూపించే ప్రేమకి కృతజ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్ గా చేయాలి అనుకున్నప్పుడు శేఖర్ వచ్చారు. ఆయనతో గత 15 ఏళ్లుగా పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పినప్పుడు మరో ఆలోచన లేకుండా ఓకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలిటీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్బ్ తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్ హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను. ఇందులో తన పెర్ఫార్మెన్స్ మిమ్మల్ని అలరిస్తుంది. దేవిశ్రీ నా ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం అవుట్ స్టాండింగ్ మ్యూజిక్ ఇచ్చారు. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకువెళ్లారు. ధనుష్ బ్రిలియంట్ యాక్టర్. ఈ సినిమాలో అద్భుతంగా చేశారు. తన ప్రతి సినిమాకి వైవిధ్యం చూపిస్తుంటారు. తనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. జూన్ 20న మీరందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయాలి'అన్నారు

హీరోయిన్ రష్మిక మందన మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఒక నటిగా కుబేర సినిమా నాకు చాలా అద్భుతమైన ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఇది ఐ ఓపెనర్ లాంటి సినిమా. అన్నీ కూడా రియల్ లొకేషన్స్ లో షూట్ చేయడం జరిగింది. నాగార్జున సర్, ధనుష్ గారితో కలిసి నటించడం ఆనందంగా ఉంది. శేఖర్ గారితో వర్క్ చేయడం మంచి ఎక్స్పీరియన్స్. ఈ సినిమాలో మా పెర్ఫార్మెన్స్ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమాలో నా క్యారెక్టర్ మీ అందరిని సర్పైజ్ చేస్తుంది. ఆడియన్స్ రియాక్షన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాన. నా గత సినిమాల్లో పాత్రలు గీతాంజలి, శ్రీవల్లి, మహారాణి యేసుబాయి లానే 'కుబేర'లో ప్లే చేసిన రోల్ కూడా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది' అన్నారు.

యాక్టర్ జిమ్ సర్బ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాల్లో మోస్ట్ ఆఫ్ ది సీన్స్ నాగార్జున గారితో చేశాను. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఆయన చాలా రిలాక్స్డ్ గా ఉంటారు. ఈ సినిమా కోసం తెలుగులోనే డైలాగ్స్ చెప్పాను. నాగ్ సర్ చాలా కంఫర్టబుల్గా చూసుకున్నారు. ఆయన సపోర్ట్ ని ఎప్పటికీ మర్చిపోను. డైరెక్టర్ గారు నా క్యారెక్టర్ గురించి చెప్పినప్పుడే నాకు చాలా నచ్చేసింది. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడం అనేది చాలా చాలెంజింగ్ గా అనిపించిం.ది చాలా అద్భుతమైన సినిమా కుబేర. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు. మూవీ యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# సరికొత్త మ్యాడ్‌నెస్‌ను అందించటానికి సిద్ధమైన ZEE5..

## జూన్13 నుంచి తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో 'డీడీ నెక్ట్స్ లెవల్' స్ట్రీమింగ్

ఈసారి సరికొత్తగా సూపర్ నేచురల్ ట్విస్ట్‌తో జీ5 సరికొత్త మ్యాడ్‌నెస్‌కు తలుపులు తెరిచింది. పాపులర్ హారర్ కామెడీ 'డెవిల్స్ డబుల్' ఇది 'డీడీ నెక్ట్స్ లెవల్'గా అందరికీ సుపరిచితమైన సంగతి తెలిసిందే. 'దిల్లుకు దుడ్డు'లో ఫ్రాంచైజీలో నాలుగో భాగం ఎక్స్‌క్లూజివ్‌గా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కేవలం జీ5లో మాత్రమే స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. క్రియేటివ్ రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాస్యాన్ని అద్భుతంగా పండించి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తటంలో తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న సంతానం ఇందులో ప్రధాన పాత్రలో నటించారు. ఇంకా సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతికా తివారి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ ఈ మూవీ సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ యాక్షన్ హారర్ కామెడీలో గందరగోళంతో పాటు ఆశ్చర్యపోయే కామెడీతో పాటు కాస్త చిన్నపాటి భయం కూడా ఉంటుంది. వ్యంగ్యం, స్లాప్‌స్టిక్ కామెడీ కలగలిసి వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. ఇది కచ్చితంగా ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తుంది. కథ విషయానికి వస్తే.. విమర్శనాత్మక స్వభావంతో వ్యవహరించే ఓ సినిమా రివ్యూవర్‌పై ఓ దర్శకుడు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటాడు. అందువల్ల తనని ట్రాప్ చేయించి ఓ ప్లానింగ్ ప్రకారం శాపగ్రస్తమైన చిత్రంలో ఇరుక్కునేలా చేస్తాడు. ఓ మాయా డైరీ ఈ కథనాన్ని నియంత్రిస్తుంటుంది. అప్పుడు సదరు రివ్యూవర్ ప్రాణాంతకమైన ఆట నుంచి పోరాడి ఎలా బయటపడ్డాడనేదే సినిమా.

తన వాక్ చాతుర్యంతో సినిమాలకు రివ్యూలు చెప్పే కిస్సా (సంతానం)కు విచిత్రంగా ప్రవర్తించే దర్శకుడు హిచ్‌కాక్



ఇరుదయరాజ్(సెల్వరాఘవన్).. రహస్యంగా ఓ సినిమాను చూడటానికి వ్యక్తిగతంగా రమ్మని ఆహ్వానిస్తాడు. కిస్సా సాధారణంగా డ్రామాతో కూడిన సినిమా అనుకుని వస్తాడు. కానీ నిజానికి సినిమా అలా ఉండదు. ప్రొజెక్టర్ ఓసారి ఆన్ కాగానే, కిస్సా ప్రపంచం ఒక్కసారిగా తలకిందులుగా మారుతుంది. కొంతసేపటికి కిస్సా ఓ దెయ్యాలు, భూతాలు ఉండే క్రూయిజ్‌లో కన్ను తెరుస్తాడు. అక్కడ తర్కాలేవి పనిచేయవు. అక్కడ పాటించాల్సిన నియమాల గురించి ఓ మ్యాజికల్ డైరీలో రాసి పెట్టబడి ఉంటుంది. అతనితో పాటు మరో ఇద్దరు రివ్యూవర్లు కూడా అందులో చిక్కుకుంటారు. దీంతో వారు డైరీలో విషయాలను డీకోడ్ చేయటానికి సిద్ధమవుతారు. అందులో భాగంగా అతింద్రీయ శక్తుల బలహీనతలు గుర్తించాలి. ఆ సమయంలో ఎదురయ్యే భయానక పరిస్థితులను దాటాలి. ఇంతటితో కథ ముగియదు. కిస్సా గర్ల్‌ఫ్రెండ్ కూడా ఓ ఆత్మగా మారిపోయుంటుంది. ఈ కథాగమనంలో హాస్యంతో నిండిన మలుపులు, రోలర్ కోస్టర్‌లాగా అనిపించే సన్నివేశాలతో నిండి ఉంటాయి. 'డెవిల్స్ డబుల్: నెక్ట్స్ లెవల్' అనేది హారర్, హాస్యం, అడ్వెంచర్‌తో నిండి ఉంది. ఓ సినిమా రివ్యూవర్ తను ఉన్న సినిమా రివ్యూ కథ నుంచి బయటపడ్డాడా.. ఈ కథలో తనే విలనా? సినిమా టైటిల్ కార్డ్స్ పడుతున్నప్పటికీ చివరకు ఎవరు ఏమవుతారనేదే సినిమా.

జీ5 తమిళ, మలయాళ భాషల బిజినెస్ హెడ్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌత్‌మార్కెటింగ్ లాయిడ్ సి గ్జవియర్ మాట్లాడుతూ "ZEE5 లో అత్యుత్తమ సినిమాలను మా ప్రేక్షకులకు అందించటాన్ని మేము గర్వంగా భావిస్తాం. డెవిల్స్ డబుల్: నెక్ట్స్ లెవల్ హక్కులను సంపాదించడం ద్వారా, విభిన్నమైన, ఆకర్షణీయమైన ప్రాంతీయ కంటెంట్‌ను అందించాలనే నియమాన్ని మేం పాటిస్తున్నామనే విషయం మరోసారి రుజువైంది. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి వచ్చిన ఈ హారర్-కామెడీ మూవీలోని థ్రిల్లింగ్ మూమెంట్లు, హాస్యం, విలక్షణమైన కథా శైలి ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అనుభూతినిచ్చింది. ఇలాంటి వైవిధ్యాన్ని ప్రేక్షకులకు అందించటం ద్వారా మాకు ప్రేక్షకులతో బలమైన అనుబంధం ఏర్పడుతుందనే నమ్మకముంది. దేశవ్యాప్తంగా సౌత్ కంటెంట్‌పై ఆదరణ పెరిగిన దశలో, ఈ సినిమా మా రీజనల్ కంటెంట్ లైబ్రరీలో భాగం కావటం ఎంతో విలువైనదిగా మేం భావిస్తాం. డెవిల్స్ డబుల్: నెక్ట్స్ లెవల్ మా కంటెంట్ ఖజానాకు కొత్త శక్తిని చేరుస్తుందని, అలాగే మా సబ్‌స్క్రైబర్లకు ఉత్తేజకరమైన అనుభవాన్ని అందిస్తుందని మేము ఖచ్చితంగా నమ్ముతున్నాం'' అన్నారు.

రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ మాట్లాడుతూ "డీడీ నెక్ట్స్ లెవల్‌తో రొటీన్‌గా ఉన్న హారర్, కామెడీకి సినిమాలకు దక్కుతున్న ఆదరణ, వాటి హద్దులను చెరిపేయాలన్నదే నా లక్ష్యం. నవ్వించటంతో పాటు భయాన్ని కలిగించేలా ఒక అద్భుతమైన ప్రపంచాన్ని నిర్మించాలనుకున్నాను. అదే సమయంలో మా 'సినిమా'కి కూడా ఓ పాత్ర ఉండాలనే ప్రయత్నంలో భాగంగా ఈ సినిమాను తెరకెక్కించాను. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతలతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. సంతానం, సెల్వరాఘవన్, గౌతమ్ మీనన్, గీతికా తివారి లాంటి అద్భుత నటులతో కలసి పని చేయడం ద్వారా నేను ఎలాంటి సినిమానైతే చేయాలనుకున్నానో ఆ ఆలోచన విషయంలో ఖచ్చితంగా ఎలాంటి రాజీపడకుండా మేం తెరపైకి తీసుకురాగలిగామని భావిస్తున్నాను. జోనర్ సాంప్రదాయాల్ని మార్చుతూ, ప్రతి మలుపులో ఆశ్చర్యాలతో నిండిన సినిమాను తీర్చిదిద్దాం. ఈ జర్నీ అంతా ఎంతో ఆనందంగా సాగింది. ఇలాంటి వినూత్న సినిమా డిజిటల్ ప్రీమియర్‌కి ZEE5 లాంటి ఉత్తమమైన వేదిక దొరకడం నిజంగా గర్వకారణం. ఇది ఓ గ్లోబల్ స్టేజ్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల దాకా ఈ సినిమాను చేర్చగలదు. ఇలాంటి మ్యాడ్‌నెస్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులతో పంచుకోవడానికి నేను ఎంతో ఉత్సాహంగా ఉన్నాను. త్వరలోనే 'నెక్ట్స్ లెవెల్' మొదలవుతోంది!'' అన్నారు.

నటుడు సంతానం మాట్లాడుతూ "ఇటీవల నేను చేసిన పాత్రల్లో కిస్సా పాత్ర నా కెరీర్‌లో అత్యంత వినోదభరితమైన, సృజనాత్మకంగా తృప్తి ఇచ్చింది. ఈ పాత్ర బోల్డ్‌గా ఉంటుంది, విలక్షణమైన పాత్ర. సినిమాలను విమర్శించే రివ్యూవర్ అనుకోకుండా తను ఇష్టంగా విమర్శించే సినిమాల్లాగే ఒక సినిమాలో చిక్కుకుంటాడు. ఈ మెటా మాడ్‌నెస్, హారర్-కామెడీలోని మలుపులు, హంగామా అన్నీ కలిపి, అసలైన ఫన్ రైడ్‌గా మారాయి. డెవిల్స్ డబుల్: నెక్ట్స్ లెవల్ ZEE5 లో ప్రీమియర్ అవుతున్నందుకు నేను చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. ఇది ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా. లైట్లు ఆఫ్ చేసి, చేతిలో పాప్‌కార్న్ తీసుకుని ఎంజాయ్ చేయాల్సిన సినిమా. కామెడీ ప్రేక్షకుల అంచనాలను మించి ఉంటుంది. ఆల్ ఇన్ వన్ ప్యాకేజ్‌లాంటి మూవీ. మీరు తమిళ సినిమాలన్నీ చూసేశాం అనుకుంటే... ఈ సినిమా నిజంగా నెక్ట్స్ లెవెల్ తీసుకెళ్తుంది అని నమ్మకంగా చెప్పగలను'' అన్నారు. జూన్13 నుంచి జీ5లో ఎక్స్‌క్లూజివ్‌గా స్ట్రీమింగ్‌కు సిద్ధమైన 'డీడీ నెక్ట్స్ లెవల్'

# తిరమలలో బాలయ్య అభిమానుల సందడి



నేడు నటసింహం, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా అభిమానులు తిరుమలలో బాలయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాలయ్య బర్త్ డే కావడంతో అభిమానులు పండుగలా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తిరుమలలోని అఖిలాండం వద్ద బాలయ్య పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి. శ్రీధర్ వర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 650 కొబ్బరికాయలు పగలగొట్టి, 6.5 కిలోల కర్పూరంతో భారీ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. 'బాలయ్య సినిమాలతో పాటు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అద్భుత వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని తిరుమల వెంకన్నను ప్రార్థిస్తున్నాము' అని తెలిపారు. ఈ వేడుకల్లో రుపేష్ వర్మ, సుబ్బు ఇతర ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. బాలయ్య జన్మదినం సందర్భంగా భక్తి, ఉత్సాహం, జోష్‌తో నిండిన ఈ ఈవెంట్ తిరుమలలో హైలైట్‌గా నిలిచింది. బాలకృష్ణ అభిమానులకు ఈ వేడుకలు పండగలా మారాయి.

# గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ 'అఖండ 2: తాండవం' దసరా స్పెషల్ గా సెప్టెంబర్ 25న పాన్-ఇండియా రిలీజ్- సెన్సేషనల్ బర్త్ డే టీజర్ రిలీజ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.



బాలకృష్ణ పుట్టినరోజు(జూన్ 10) పురస్కరించుకొని 'అఖండ 2: తాండవం' సెన్సేషనల్ టీజర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరి పోయింది. ఈ టీజర్ తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం. ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్ తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజెంట్ చేయగలరని బోయపాటి మరోసారి నిరూపించారు.టీజర్ లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది.
''నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా 'అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది. రౌడీలని పక్కకు విసిరే సన్నివేశాలు, త్రిశూలం షాట్ మైండ్ బ్లోయింగ్ గా వున్నాయి.
యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్-లక్ష్మణ్ బాలకృష్ణ మాస్ అప్పీల్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలకృష్ణ చెప్పిన డైలాగులు పవర్ ఫుల్ గా అద్భుతంగా వున్నాయి.థమన్ నేపథ్య సంగీతంన నెక్స్ట్ లెవల్ లో వుంది. బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించే విషయంలో థమన్ కంప్లీట్ డిఫరెంట్ వరల్డ్ లో చేస్తారని మరోసారి రుజువైయింది. 14 రీల్స్ ప్లస్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ప్రతి ఫ్రేమ్ చాలా గ్రాండియర్ గా వుంది. ప్రస్తుతం, ఈ సినిమాను జార్జియాలోని గ్రాండ్ లొకేల్స్‌లో చిత్రీకరిస్తున్నారు. అక్కడ అద్భుత సన్నివేశాలని షూట్ చేస్తున్నారు.సెప్టెంబర్ 25న దసరా స్పెషల్‌గా థియేటర్లలో ఈ సినిమా తాండవం చేస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. టీజర్ గూస్ బంప్స్ తెప్పించింది. సినిమాపై అంచనాలని భారీగా పెంచింది.ఈ చిత్రంలో సంయుక్త హీరోయిన్ గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సంగీత సంచలనం S థమన్ సంగీతం అందిస్తున్నారు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ C రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. ఎడిటర్ తమ్మిరాజు. AS ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా "నిశ్శబ్ద" సినిమా టీజర్ లాంచ్

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "నిశ్శబ్ద". ఈ చిత్రాన్ని శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న "నిశ్శబ్ద" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

నటుడు సూర్య మాట్లాడుతూ – "నిశ్శబ్ద" చిత్రంలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ పాత్ర నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను. మా ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారికి బర్త్ డే విశెస్ చెబుతున్నా. ఆయన ఈ చిత్రంతో ఎంతోమంది కొత్తవాళ్లకు అవకాశం కల్పించారు. అన్నారు.

యువ హీరో కృష్ణ మాట్లాడుతూ – "నిశ్శబ్ద" సినిమా టీజర్ చాలా బాగుంది. మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. డైరెక్టర్ రమణమూర్తి మంచి హారర్ థ్రిల్లర్ మూవీని చూపించబోతున్నాడు. ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఇలాగే చాలామంది యంగ్ టాలెంట్ కు అవకాశాలు ఇవ్వాలి. అన్నారు.

యువ హీరో సంజయ్ మాట్లాడుతూ –



టీజర్ లాంచ్ సందర్భంగా "నిశ్శబ్ద" టీమ్ అందిరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. సినిమాల్లో చిన్నవి, పెద్దవి అనేది ఉండదు కంటెంట్ బాగున్న చిత్రాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. "నిశ్శబ్ద" సినిమాలో కూడా మంచి కంటెంట్ ఉన్నట్లు టీజర్ తో తెలుస్తోంది. ఈ సినిమాను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో మనోజ్ కుమార్ మాట్లాడుతూ – "నిశ్శబ్ద" మూవీలో హీరోగా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి ఆడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయ్యాను. మా డైరెక్టర్ రమణమూర్తి గారు ఇచ్చిన సజెషన్స్ వల్లే ఈ మూవీలో బాగా నటించగలిగాను. షూటింగ్ టైమ్ లో ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. మాది చిన్న సినిమా కాదు. మంచి స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న సినిమా. హారర్ ఎలిమెంట్స్ ఆకట్టుకుంటాయి. ఎక్కడా అసభ్యత ఉండదు. క్లీన్ హారర్ మూవీగా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.

హీరోయిన్ ఆశిత రెడ్డి మాట్లాడుతూ – "నిశ్శబ్ద" చిత్రంతో నేను హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నాను. ఈ సినిమాలో నాకు ఎక్కువగా డైలాగ్స్ ఉండవు. పర్ ఫార్మెన్స్ తోనే ఆకట్టుకునే ప్రయత్నం చేశా. నాతో పాటు నటించిన ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ చాలా సపోర్ట్ చేశారు. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రమణమూర్తి గారికి, ప్రొడ్యూసర్స్ శ్రీనివాస్, సంధ్యారాణి గారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ – ఈ రోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. "నిశ్శబ్ద" టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. సినిమా కూడా అంతే బాగుంటుంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఇంట్రెస్టింగ్ మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీలైనంతమంది కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చి కంటెంట్ ఉన్న మంచి చిత్రాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

నిర్మాత ఎం. సంధ్యారాణి మాట్లాడుతూ – మా "నిశ్శబ్ద" సినిమా టీజర్ లాంచ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఒక డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ మూవీగా మా సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి మరిన్ని మంచి చిత్రాలు రాబోతున్నాయి. అన్నారు.

డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి మాట్లాడుతూ – నేను గతంలో ప్రేమ తరంగాలు అనే ఓ లవ్ స్టోరీ మూవీ రూపొందించాను. ఇప్పుడు "నిశ్శబ్ద" అనే హారర్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఎంతో సపోర్ట్ అందించారు. మొత్తం రాత్రుళ్లు షూటింగ్ చేశాం. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 5 వరకు షూటింగ్ చేసేవాళ్లం. మా కాస్ట్ అండ్ క్రూ షూటింగ్ కు ఎంతో సపోర్ట్ చేశారు. మీ అందరి ఆదరణతో "నిశ్శబ్ద" సినిమా త్వరలోనే థియేటర్స్ లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

నటి నాగలక్ష్మి మాట్లాడుతూ – నేను "నిశ్శబ్ద" చిత్రంలో దెయ్యం పాత్రలో కనిపిస్తాను. నాకు నలుగురు సిస్టర్స్, వాళ్లు కూడా దెయ్యం క్యారెక్టర్స్ చేశారు. మాలాంటి యంగ్ టాలెంట్ కు అవకాశం ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ గారికి థ్యాంక్స్. అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756